శ్రీ సత్యనారాయణ మావాహయామి స్థాపయామి పూజయామి॥

అథ ప్రాణప్రతిష్ఠాపనమ్

(ఒక పుష్పమును చేతియన్దు ధరిఞ్చి ప్రతిమమైనుఞ్చి)

మం॥ ఓమ్ అసునీతే పునరస్మాసు చక్షుః పునః ప్రాణమిహనోధేహి భోగమ్

జోక్పశ్యేమ సూర్యముచ్చరన్త మనుమతే మృడయాన స్వస్తి।

అమృతమ్వై ప్రాణామృతమాపః ప్రాణానేవ యథాస్థాన ముపహ్వాయతే॥

స్థాపితోభవ। వరదోభవ। సుఖాసనమ్ కురుకురు।

(పుష్పమును ప్రతిమపైన విడువవలయును)

ధ్యానమ్॥ ధ్యాయేత్సత్యమ్ గుణాతీతమ్ గుణత్రయ సమన్వితమ్।

లోకనాథమ్ త్రిలోకేశమ్ కౌస్తుభాభరణమ్ హరిమ్।

నీలవర్ణమ్ పీతవస్త్రమ్ శ్రీవత్సవదభూషితమ్।

గోవిన్దమ్ గోకులానన్దమ్ బ్రహ్మాద్యైరపి పూజితమ్॥

సాఙ్గ పరివార సమేత శ్రీ సత్యనారాయణస్వామినేనమః॥

ధ్యానమ్ సమర్పయామి (పుష్పముఇఞ్చవలయును)

మం॥ ఓమ్ సహస్రశీర్షా పురుషః। సహస్రాక్షస్సహస్రపాత్।

స భూమిమ్ విశ్వతో వృత్వా। అత్యతిష్ఠద్దశాఙ్గులమ్॥

జ్యోతిశ్శాన్తమ్ లోకాన్తరస్థమ్ ఓఙ్కారాఖ్యమ్ యోగి హృద్ధ్యానగమ్యమ్॥

సాఙ్గమ్, శక్తిమ్, సాయుధమ్ భక్తసేవ్యమ్ సర్వాకారమ్ విష్ణుమావాహయామి

ఆవాహనమ్ సమర్పయామి॥ ౧॥ (పుష్పముఇఞ్చవలెను)

మం॥ ఓమ్ పురుష ఏవేదగ్మ్ సర్వమ్। యద్భూతమ్ యచ్చ భవ్యమ్।

ఉతామృతత్వ స్యేశానః। యదన్నే నాతిరోహతి॥

కల్పద్రుమాలే మణివేతిమధ్యే సింహాసనమ్ స్వర్ణమయమ్ సురత్నమ్।
విచిత్ర వస్త్రావృత మచ్యుత ప్రభోగృహాణ లక్ష్మీ ధరణీమ్ సమన్విత॥
శ్రీ సత్యనారాయణ స్వామినే నమః రత్న సింహాసనమ్ సమర్పయామి॥ ౨॥
(పుష్పములు, అక్షతలు ఉఞ్చవలయును)

మం॥ ఓమ్ ఏతావానస్య మహిమా। అతో జ్యాయాగ్ంశ్చపూరుషః।
పాదోఽస్య విశ్వా భూతాని। త్రిపాదస్యామృతమ్ దివి॥
నారాయణ నమస్తేఽస్తు నరకార్ణవతారక। పాద్యమ్ గృహాణదేవేశ మమ సౌఖ్యమ్ వివర్ధయ॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పాదయోః పాద్యమ్ సమర్పయామి॥ 3॥ (పుష్పముతో నీరు చల్లవలెను)

మం॥ ఓమ్ త్రిపాదూర్ధ్వ ఉదైత్పురుషః। పాదోఽస్యేహాఽఽభవాత్పునః।
తతో విష్వఙ్వ్యక్రామత్। సాశనానశనే అభి॥
వ్యక్తావ్యక్త స్వరూపాయ హృషీకపతయేనమః। మయానివేదితో భక్త్యా ఆర్ఘ్యోయమ్ ప్రతి గృహ్యతామ్॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః హస్తయోరర్ఘ్యమ్ సమర్పయామి॥ ౪॥ (పుష్పముతో నీరు చల్లవలెను)

మం॥ ఓమ్ తస్మాద్విరాడజాయత। విరాజో అధి పూరుషః।
స జాతో అత్యరిచ్యత। పశ్చాద్భూమిమథో పురః॥
మన్దాకిన్యాస్తు యద్వారి సర్వపాపహరమ్ శుభమ్। తదిదమ్ కల్పితమ్ దేవ సవ్యగాచమ్యతామ్ త్వయా॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః ఆచమనీయమ్ సమర్పయామి॥ ౫॥(పుష్పముతో ఉదకము చల్లవలెను)

మం॥ ఓమ్ యత్పురుషేణ హవిషా। దేవా యజ్ఞమతన్వత।
వసన్తో అస్యాసీదాజ్యమ్। గ్రీష్మ ఇధ్మశ్శరద్ధవిః॥
గోక్షీర దధి సంయుక్తమ్ శర్కరామధు సంయుతమ్। గృహాణ దేవసర్వజ్ఞ సర్వగీర్వాణ సేవిత॥ ౬॥ (పఞ్చామృత స్నానము చేయిఞ్చవలెను)

పఞ్చామృత స్నానము

మం॥ ఓమ్ ఆప్యాయస్వ సమేతుతే విశ్వతస్సోమ వృష్ణియమ్ భవావాజస్య సఙ్గథే॥ ౧॥ (పాలు అభిషేకిఞ్చవలెను)

మం॥ ఓమ్ దధిక్రావ్ణ్ణో అకార్షమ్ జిష్ణోరశ్వస్యవాజినః।
సురభినో ముఖాకరత్ప్రణ ఆయూగ్‌మ్ షితారిషత్॥ ౨॥
(పెరుగుతో అభిషేకిఞ్చవలెను)

మం॥ ఓమ్ శుక్రమసిజ్యోతిరసి తేజోఽసి దేవోవస్సవితోత్పునాత్వచ్ఛిద్రేణ పవిత్రేణ వసోస్సూర్యశ్యరశ్మిభిః॥ 3॥ (నేయి అభిషేకిఞ్చవలెను)

మం॥ ఓమ్ మధువాతాఋతాయతే మధుక్షరన్తి సిన్ధవః మాధ్వీన్నస్సన్త్వోషధీః।
మధునక్తముతోషసి మధుమత్పార్థివగ్‌మ్ రజః మధుద్యౌరస్తునః పితా।
మధుమాన్నో వనస్పతిర్మధుమాగ్‌మ్ అస్తు సూర్యః మాధ్వీర్గావో భవన్తునః॥ ౪॥ (తేనె అభిషేకిఞ్చవలెను)

మం॥ ఓమ్ స్వాదుః పవస్వదివ్యాయ జన్మనే స్వాదురిన్ద్రాయ సవావీతునామ్నే స్వాదుర్మిత్రాయ వరుణాయవాయవే బృహస్పతయే మధుమాగ్‌మ్ అదాభ్యః॥ ౫॥ (పఞ్చదారాభిషేకము చేయవలెను)

మం॥ ఓమ్ యాః ఫలినీర్యా అఫలా అపుష్పాయాశ్చ పుష్పిణీః బృహస్పతి
ప్రసూతాస్తానో ముఞ్చన్త్వగ్ మ్ హసః ॥ ౬ ॥
(ఫలోదకముతో అభిషేకిఞ్చవలెను)

పఞ్చామృత స్నానాన్తరమ్ శుద్ధోదక స్నానమ్

మం॥ ఓమ్ ఆపోహిష్ఠామయో భువస్తాన ఊర్జేదధాతన।
మహేరణాయ చక్షసే యోవశ్శివతమోరసః।
తస్యభాజయతే హనః ఉశతీరివ మాతరః।
తస్మా ఆరఙ్గమామవో యస్యక్షయాయ జిన్వథ ఆపోజన యథాచనః॥
(కలశోదకము అభిషేకిఞ్చవలెను)
శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పఞ్చామృత స్నానమ్ సమర్పయామి॥

మం॥ ఓమ్ సప్తాస్యాసన్పరిధయః। త్రిస్సప్త సమిధః కృతాః।
దేవా యద్యజ్ఞమ్ తన్వానాః। అబధ్నన్పురుషమ్ పశుమ్॥
వేదసూక్త సమాయుక్తే యజ్ఞసామ సమన్వితే। స్వర్ణవర్ణప్రదేదేవ వాసవీతేవ నిర్మితే॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః వస్త్రయుగ్మమ్ సమర్పయామి॥ ౭॥ (వస్త్రమును సమర్పిఞ్చవలెను)

మం॥ ఓమ్ తమ్ యజ్ఞమ్ బర్హిషి ప్రౌక్షన్న్। పురుషమ్ జాతమగ్రతః।
తేన దేవా అయజన్త। సాధ్యా ఋషయశ్చయే॥
మం॥ ఓమ్ యజ్ఞోపవీతమ్ పరమమ్ పవిత్రమ్। ప్రజాపతేర్యత్సహజమ్
పురస్తాత్। ఆయుష్యమగ్రియమ్ ప్రతిముఞ్చ శుభ్రమ్। యజ్ఞోపవీతమ్
బలమస్తు తేజః॥

సువర్ణతన్తుభిర్యుక్తమ్ బ్రహ్మణా నిర్మితమ్పురా। ఆయుష్యవర్ధనమ్
దివ్యన్దదామి సురనాయక ॥ యజ్ఞోపవీతమ్ సమర్పయామి ॥ ౮ ॥
(ప్రత్తితో చేసిన యజ్ఞోపవీతమును సమర్పిఞ్చవలెను)

మం॥ ఓమ్ తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। సమ్భృతమ్ పృషదాజ్యమ్।
పశూగ్ స్తాగ్ శ్చక్రేవాయవ్యాన్। ఆరణ్యాన్గ్రామ్యాశ్చయే॥
మం॥ ఓమ్ గన్ధద్వారాన్దురాధర్షామ్ నిత్యపుష్టాఙ్కరీషిణీమ్।
ఈశ్వరీగ్ మ్ సర్వభూతానామ్ తామిహోపహ్వయే శ్రియమ్॥
శ్రీఖణ్డ చన్దనోన్ని శఙ్గధాఢ్యమ్ సుమనోహరమ్। విలేపనమ్ సురశ్రేష్ఠ చన్దనమ్
ప్రతి గృహ్యతామ్॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః దివ్యశ్రీ చన్దనమ్
సమర్పయామి ॥ ౯ ॥ (గన్ధమును సమర్పిఞ్చవలెను)

మం॥ ఓమ్ తస్మాద్యజ్ఞాత్సర్వహుతః। ఋచస్సామాని జజ్ఞిరే।
ఛన్దాగ్ మ్సి జజ్ఞిరే తస్మాత్। యజుస్తస్మాదజాయత॥
హిరణ్యహార కేయూర గ్రైవేయ మణికఙ్కణైః। సుహార భూషణైర్యుక్తమ్
గృహాణ పురుషోత్తమ॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః ఆభరణమ్
సమర్పయామి ॥ ౧౦ ॥ (ఆభరణము లేనిచో అక్షతలు సమర్పిఞ్చవలెను)

మం॥ ఓమ్ తస్మాదశ్వా అజాయన్త। యే కే చోభయాదతః।
గావో హ జజ్ఞిరే తస్మాత్। తస్మాజ్జాతా అజావయః॥
మల్లికాది సుగన్ధీని మాలత్యాదీనివైప్రభో। మయాహృతాని పూజార్థమ్ పుష్పాణి
ప్రతి గృహ్యతామ్॥ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః పుష్పాణి
సమర్పయామి ॥ ౧౧ ॥

అథాఙ్గపూజా

ఓమ్ కేశవాయ నమః	పాదౌ పూజయామి
ఓమ్ గోవిన్దాయ నమః	గుల్ఫౌ పూజయామి
ఓమ్ ఇన్దిరాపతయే నమః	జఙ్ఘే పూజయామి
ఓమ్ అనఘాయ నమః	జానునీ పూజయామి
ఓమ్ జనార్ధనాయ నమః	ఊరుమ్ పూజయామి
ఓమ్ విష్టరశ్రవసే నమః	కటిమ్ పూజయామి
ఓమ్ కుక్షిస్థాఖిలభువనాయ నమః	ఉదరమ్ పూజయామి
ఓమ్ లక్ష్మీవక్షస్థలాయ నమః	వక్షస్థలమ్ పూజయామి
ఓమ్ శఙ్ఖచక్రగదాపద్మపాణయే నమః	బాహూన్ పూజయామి
ఓమ్ కమ్బు కణ్ఠాయ నమః	కణ్ఠమ్ పూజయామి
ఓమ్ పూర్ణేన్దు నిభవక్త్రాయ నమః	వక్త్రమ్ పూజయామి
ఓమ్ కున్దకుట్మల దన్తాయ నమః	దన్తాన్పూజయామి
ఓమ్ నాసాగ్రమౌక్తికాయ నమః	నాసికామ్ పూజయామి
ఓమ్ రత్నకుణ్డలాయ నమః	కర్ణౌ పూజయామి
ఓమ్ సూర్యచన్ద్రాగ్నిధారిణే నమః	నేత్రే పూజయామి
ఓమ్ సులలాటాయ నమః	లలాటమ్ పూజయామి
ఓమ్ సహస్రశిరసే నమః	శిరః పూజయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	సర్వాణ్యఙ్గాని పూజయామి

అథ లక్ష్మీ పూజా

ఓమ్ ఐమ్ హ్రీమ్ శ్రీమ్ చఞ్చలాయైనమః	పాదౌ పూజయామి
ఓమ్ చమ్పలాయై నమః	గుల్ఫౌ పూజయామి
ఓమ్ మఙ్గళాయై నమః	జఙ్ఘే పూజయామి
ఓమ్ కాన్త్యై నమః	జానునీ పూజయామి
ఓమ్ భద్రకాళ్యై నమః	ఊరుమ్ పూజయామి
ఓమ్ కమలిన్యై నమః	కటిమ్ పూజయామి
ఓమ్ శివాయై నమః	నాభిమ్ పూజయామి
ఓమ్ కమలాయై నమః	ఉదరమ్ పూజయామి
ఓమ్ గౌర్యై నమః	హృదయమ్ పూజయామి
ఓమ్ సింహావాహిన్యై నమః	స్తనద్వయమ్ పూజయామి
ఓమ్ స్కన్దమాత్రే నమః	భుబద్వయమ్ పూజయామి
ఓమ్ కమ్బుకణ్ఠిన్యై నమః	కణ్ఠమ్ పూజయామి
ఓమ్ లక్ష్మీదేవ్యై నమః	ముఖమ్ పూజయామి
ఓమ్ సువాసిన్యై నమః	నాసికామ్ పూజయామి
ఓమ్ సువర్ణకున్డలాయై నమః	కర్ణద్వయమ్ పూజయామి
ఓమ్ చన్డికాయై నమః	నేత్రౌ పూజయామి
ఓమ్ శివాయై నమః	లలాటమ్ పూజయామి
ఓమ్ దేవ్యై నమః	శిరః పూజయామి
ఓమ్ స్వరూపాయై నమః	సర్వాణ్యఙ్గాని పూజయామి

అథ శ్రీ కృష్ణాష్టోత్తర శతనామావలిః

ఓమ్ శ్రీకృష్ణాయ నమః।
ఓమ్ కమలానాథాయ నమః।
ఓమ్ వాసుదేవాయ నమః।
ఓమ్ సనాతనాయ నమః।
ఓమ్ వసుదేవాత్మజాయ నమః।
ఓమ్ పుణ్యాయ నమః।
ఓమ్ లీలామానుషవిగ్రహాయ నమః।
ఓమ్ శ్రీవత్సకౌస్తుభధరాయ నమః।
ఓమ్ యశోదావత్సలాయ నమః।
ఓమ్ హరయే నమః। ౧౦
ఓమ్ చతుర్భుజాత్తచక్రాసి
గదాశఙ్ఖ్యాద్యుదాయుధాయ నమః।
ఓమ్ దేవకీనన్దనాయ నమః।
ఓమ్ శ్రీశాయ నమః।
ఓమ్ నన్దగోపప్రియాత్మజాయ నమః।
ఓమ్ యమునావేగసంహారిణే నమః।
ఓమ్ బలభద్రప్రియానుజాయ నమః।
ఓమ్ పూతనాజీవితాపహరాయ నమః
। ఓమ్ శకటాసురభఞ్జనాయ నమః।
ఓమ్ నన్దవ్రజజనానన్దినే నమః।
ఓమ్ సచ్చిదానన్దవిగ్రహాయ
నమః। ౨౦
ఓమ్ నవనీతవిలిప్తాఙ్గాయ నమః।
ఓమ్ నవనీతనటాయ నమః।
ఓమ్ అనఘాయ నమః।
ఓమ్ నవనీతలవాహారిణే నమః।
ఓమ్ ముచుకున్దప్రసాదకాయ నమః।
ఓమ్ షోడశస్త్రీసహస్రేశాయ నమః।
ఓమ్ త్రిభఙ్గినే నమః।
ఓమ్ మధురాకృతయే నమః।
ఓమ్ శుకవాగమృతాబ్ధీన్దవే నమః।
ఓమ్ గోవిన్దాయ నమః। ౩౦
ఓమ్ గోవిదామ్పతయే నమః।
ఓమ్ వత్సవాటీచరాయ నమః।
ఓమ్ అనన్తాయ నమః।
ఓమ్ ధేనుకాసురభఞ్జనాయ నమః।
ఓమ్ తృణీకృతతృణావర్తాయ
నమః।
ఓమ్ యమలార్జునభఞ్జనాయ
నమః।

ఓమ్ ఉత్తాలతాలభేత్రే నమః।
ఓమ్ ఉత్తాలతాలభేత్రే నమః।
ఓమ్ తమాలశ్యామలాకృతయే నమః।
ఓమ్ గోపగోపీశ్వరాయ నమః।
ఓమ్ యోగినే నమః। ౪౦
ఓమ్ కోటిసూర్యసమప్రభాయ నమః।
ఓమ్ ఇలాపతయే నమః।
ఓమ్ పరఞ్జ్యోతిషే నమః।
ఓమ్ యాదవేన్ద్రాయ నమః।
ఓమ్ యదూద్వహాయ నమః।
ఓమ్ వనమాలినే నమః।
ఓమ్ పీతవాససే నమః।
ఓమ్ పారిజాతాపహారకాయ నమః।
ఓమ్ గోవర్ధనాచలోద్ధర్త్రే నమః।
ఓమ్ గోపాలాయ నమః। ౫౦
ఓమ్ సర్వపాలకాయ నమః।
ఓమ్ అజాయ నమః।
ఓమ్ నిరఞ్జనాయ నమః।
ఓమ్ కామజనకాయ నమః।
ఓమ్ కఞ్జలోచనాయ నమః।
ఓమ్ మధుఘ్నే నమః।

ఓమ్ మథురానాథాయ నమః।
ఓమ్ ద్వారకానాయకాయ నమః।
ఓమ్ బలినే నమః।
ఓమ్ వృన్దావనాన్తసఞ్చారిణే నమః। ౬౦
ఓమ్ తులసీదామభూషణాయ నమః।
ఓమ్ స్యమన్తకమణేర్హర్త్రే నమః।
ఓమ్ నరనారాయణాత్మకాయ నమః।
ఓమ్ కుబ్జాకృష్టామ్బరధరాయ నమః।
ఓమ్ మాయినే నమః।
ఓమ్ పరమపూరుషాయ నమః।
ఓమ్ ముష్టికాసురచాణూరమల్లయుద్ధవిశారదాయ నమః।
ఓమ్ సంసారవైరిణే నమః।
ఓమ్ కంసారయే నమః।
ఓమ్ మురారయే నమః। ౭౦
ఓమ్ విశ్వరూపప్రదర్శకాయ నమః।
ఓమ్ నరకాన్తకాయ నమః।
ఓమ్ అనాదిబ్రహ్మచారిణే నమః।
ఓమ్ కృష్ణావ్యసనకర్షకాయ నమః।

ఓమ్ శిశుపాలశిరశ్ఛేత్త్రే నమః।	ఓమ్ అవ్యక్తగీతామృతమహోదధయే నమః।
ఓమ్ దుర్యోధనకులాన్తకాయ నమః।	ఓమ్ కాలీయఫణిమాణిక్యరఞ్జిత శ్రీపదామ్బుజాయ నమః।
ఓమ్ విదురాక్రూరవరదాయ నమః।	ఓమ్ దామోదరాయ నమః।
ఓమ్ విశ్వరూపప్రదర్శకాయ నమః।	ఓమ్ యజ్ఞభోక్త్రే నమః।
ఓమ్ సత్యవాచే నమః।	ఓమ్ దానవేన్ద్రవినాశనాయ నమః।
ఓమ్ సత్యసఙ్కల్పాయ నమః।	ఓమ్ నారాయణాయ నమః।
ఓమ్ సత్యభామారతాయ నమః। ౮౦	ఓమ్ పరస్మై బ్రహ్మణే నమః।
ఓమ్ జయినే నమః।	ఓమ్ పన్నగాశనవాహనాయ నమః। ౧౦౦
ఓమ్ సుభద్రాపూర్వజాయ నమః।	ఓమ్ జలక్రీడాసమాసక్త గోపీవస్త్రాపహారకాయ నమః।
ఓమ్ జిష్ణవే నమః।	ఓమ్ పుణ్యశ్లోకాయ నమః।
ఓమ్ భీష్మముక్తిప్రదాయకాయ నమః।	ఓమ్ తీర్థకరాయ నమః।
ఓమ్ జగద్గురవే నమః।	ఓమ్ వేదవేద్యాయ నమః।
ఓమ్ జగన్నాథాయ నమః।	ఓమ్ దయానిధయే నమః।
ఓమ్ వేణునాదవిశారదాయ నమః।	ఓమ్ సర్వతీర్థాత్మకాయ నమః।
ఓమ్ వృషభాసురవిధ్వంసినే నమః।	ఓమ్ సర్వగ్రహరూపిణే నమః।
ఓమ్ బాణాసురకరాన్తకాయ నమః।	ఓమ్ పరాత్పరస్మై నమః। ౧౦౮
ఓమ్ బకారయే నమః।	
ఓమ్ బాణనాహుకృతే నమః।	
ఓమ్ యుధిష్ఠిరప్రతిష్ఠాత్రే నమః। ౯౦	
ఓమ్ బర్హిబర్హావతంసకాయ నమః।	
ఓమ్ పార్థసారథయే నమః।	

ఇతి శ్రీ కృష్ణాష్టోత్తర శతనామావలిః॥

అథ శ్రీలక్ష్మ్యష్టోత్తర శతనామావలిః

ఓమ్ ప్రకృత్యై నమః।	ఓమ్ అదిత్యై నమః।
ఓమ్ వికృత్యై నమః।	ఓమ్ దిత్యై నమః।
ఓమ్ విద్యాయై నమః।	ఓమ్ దీప్తాయై నమః।
ఓమ్ సర్వభూతహితప్రదాయై నమః।	ఓమ్ వసుధాయై నమః।
ఓమ్ శ్రద్ధాయై నమః।	ఓమ్ వసుధారిణ్యై నమః।
ఓమ్ విభూత్యై నమః।	ఓమ్ కమలాయై నమః।
ఓమ్ సురభ్యై నమః।	ఓమ్ కాన్తాయై నమః।
ఓమ్ పరమాత్మికాయై నమః।	ఓమ్ కామాక్ష్యై నమః।
ఓమ్ వాచే నమః।	ఓమ్ క్రోధసమ్భవాయై నమః।
ఓమ్ పద్మాలయాయై నమః। ౧౦	ఓమ్ అనుగ్రహప్రదాయై నమః। ౩౦
ఓమ్ పద్మాయై నమః।	ఓమ్ బుద్ధయే నమః।
ఓమ్ శుచయే నమః।	ఓమ్ అనఘాయై నమః।
ఓమ్ స్వాహాయై నమః।	ఓమ్ హరివల్లభాయై నమః।
ఓమ్ స్వధాయై నమః।	ఓమ్ అశోకాయై నమః।
ఓమ్ సుధాయై నమః।	ఓమ్ అమృతాయై నమః।
ఓమ్ ధన్యాయై నమః।	ఓమ్ దీప్తాయై నమః।
ఓమ్ హిరణ్మయ్యై నమః।	ఓమ్ లోకశోకవినాశిన్యై నమః।
ఓమ్ లక్ష్మ్యై నమః।	ఓమ్ ధర్మనిలయాయై నమః।
ఓమ్ నిత్యపుష్టాయై నమః।	ఓమ్ కరుణాయై నమః।
ఓమ్ విభావర్యై నమః। ౨౦	ఓమ్ లోకమాత్రే నమః। ౪౦

ఓమ్ పద్మప్రియాయై నమః।	ఓమ్ ఇన్దిరాయై నమః।
ఓమ్ పద్మహస్తాయై నమః।	ఓమ్ ఇన్దుశీతలాయై నమః।
ఓమ్ పద్మాక్ష్యై నమః।	ఓమ్ ఆహ్లాదజనన్యై నమః।
ఓమ్ పద్మసున్దర్యై నమః।	ఓమ్ పుష్టాయై నమః।
ఓమ్ పద్మోద్భవాయై నమః।	ఓమ్ శివాయై నమః।
ఓమ్ పద్మముఖ్యై నమః।	ఓమ్ శివకర్యై నమః।
ఓమ్ పద్మనాభప్రియాయై నమః।	ఓమ్ సత్యై నమః।
ఓమ్ రమాయై నమః।	ఓమ్ విమలాయై నమః।
ఓమ్ పద్మమాలాధరాయై నమః।	ఓమ్ విశ్వజనన్యై నమః।౩౦
ఓమ్ దేవ్యై నమః।౧౦	ఓమ్ తుష్టాయై నమః।
ఓమ్ పద్మిన్యై నమః।	ఓమ్ దారిద్ర్యనాశిన్యై నమః।
ఓమ్ పద్మగన్ధిన్యై నమః।	ఓమ్ ప్రీతిపుష్కరిణ్యై నమః।
ఓమ్ పుణ్యగన్ధాయై నమః।	ఓమ్ శాన్తాయై నమః।
ఓమ్ సుప్రసన్నాయై నమః।	ఓమ్ శుక్లమాల్యామ్బరాయై నమః।
ఓమ్ ప్రసాదాభిముఖ్యై నమః।	ఓమ్ శ్రియై నమః।
ఓమ్ ప్రభాయై నమః।	ఓమ్ భాస్కర్యై నమః।
ఓమ్ చన్ద్రవదనాయై నమః।	ఓమ్ బిల్వనిలయాయై నమః।
ఓమ్ చన్ద్రాయై నమః।	ఓమ్ వరారోహాయై నమః।
ఓమ్ చన్ద్రసహోదర్యై నమః।	ఓమ్ యశస్విన్యై నమః।౪౦
ఓమ్ చతుర్భుజాయై నమః।౨౦	ఓమ్ వసున్ధరాయై నమః।
ఓమ్ చన్ద్రరూపాయై నమః।	ఓమ్ ఉదారాఙ్గాయై నమః।

ఓమ్ హరిణ్యై నమః।
ఓమ్ హేమమాలిన్యై నమః।
ఓమ్ ధనధాన్యకర్యై నమః।
ఓమ్ సిద్ధయే నమః।
ఓమ్ స్త్రైణసౌమ్యాయై నమః।
ఓమ్ శుభప్రదాయే నమః।
ఓమ్ నృపవేశ్మగతానన్దాయై నమః।
ఓమ్ వరలక్ష్మ్యై నమః।౯౦
ఓమ్ వసుప్రదాయై నమః।
ఓమ్ శుభాయై నమః।
ఓమ్ హిరణ్యప్రాకారాయై నమః।
ఓమ్ సముద్రతనయాయై నమః।
ఓమ్ జయాయై నమః।
ఓమ్ మఙ్గళా దేవ్యై నమః।
ఓమ్ విష్ణువక్షస్స్థలస్థితాయై నమః।
ఓమ్ విష్ణుపత్న్యై నమః।
ఓమ్ ప్రసన్నాక్ష్యై నమః।
ఓమ్ నారాయణసమాశ్రితాయై
నమః।౧౦౦
ఓమ్ దారిద్ర్యధ్వంసిన్యై నమః।
ఓమ్ దేవ్యై నమః।
ఓమ్ సర్వోపద్రవవారిణ్యై నమః।
ఓమ్ నవదుర్గాయై నమః।
ఓమ్ మహాకాళ్యై నమః।
ఓమ్ బ్రహ్మవిష్ణుశివాత్మికాయై నమః।
ఓమ్ త్రికాలజ్ఞానసమ్పన్నాయై నమః।
ఓమ్ భువనేశ్వర్యై నమః।౧౦౮

॥ ఇతి శ్రీలక్ష్మ్యష్టోత్తర శతనామావలిః ॥
శ్రీ లక్ష్మి సహిత సత్యనారాయణస్వామినే నమః
నానావిధ పరిమళ పత్రపుష్పాణి పూజయామి

మం॥ ఓమ్ యత్పురుషమ్ వ్యదధుః। కతిధా వ్యకల్పయన్।
ముఖమ్ కిమస్య కౌ బాహూ। కావూరూ పాదావుచ్యేతే॥
దశాఙ్గమ్ గగ్గులోపేతమ్ సుగన్ధమ్ సుమనోహరమ్। ధూపమ్ గృహాణ దేవేశ సర్వదేవ నమస్కృత॥ ధూపమాఘ్రాపయామి॥౧౨॥ (అగరుబత్తిని వెలిగించి చూపవలెను, కలిగిన సామ్బ్రాణి వేయవలెను)

మం॥ ఓమ్ బ్రాహ్మణో౽స్య ముఖమాసీత్। బాహూ రాజన్యః కృతః।
ఊరూ తదస్య యద్వైశ్యః। పద్భ్యాగ్‌మ్ శూద్రో అజాయత॥
ఘృతావ సంయుక్తమ్ వహ్నినా యోజితమ్ ప్రియమ్। అజ్ఞాన నాశనమ్ దేవమ్ గృహాణ శ్రీ మనోహర॥ దీపమ్ దర్శయామి॥౧౩॥ (ముందు వెలిగిఇచ్చిన దీపములుగాక మరియొక ప్రమిద యందలి దీపమును చూపవలెను)

మం॥ ఓమ్ చన్ద్రమా మనసో జాతః। చక్షోస్సూర్యో అజాయత।
ముఖాదిన్ద్రశ్చాగ్నిశ్చ। ప్రాణాద్వాయురజాయత॥
రాజాన్నమ్ సూప సంయుక్తమ్ శాకచోష్యసమన్వితమ్। ఘృత భక్ష్య సమాయుక్తమ్ నైవేద్యమ్ ప్రతిగృహ్యతామ్॥
మం॥ ఓమ్ భూర్భువస్సువః। ఓమ్ తత్సవితుర్వరేణ్యమ్। భర్గోదేవస్య ధీమహి।
ధియోయోనః ప్రచోదయాత్॥
సత్యమ్ తర్త్వేన పరిషిఞ్చామి। శ్రీ సత్యనారాయణస్వామినే నమః నైవేద్యమ్ సమర్పయామి – ఓమ్ ప్రాణాయస్వాహా। ఓమ్ అపానాయ స్వాహా। ఓమ్ వ్యానాయస్వాహా। ఓమ్ ఉదానాయస్వాహా। ఓమ్ సమానాయస్వాహా। మధ్యే మధ్యే పానీయమ్ సమర్పయామి। అమృతాపిథానమసి। ఉత్తరాపోశనమ్ సమర్పయామి। హస్తౌప్రక్షాళయామి। పాదౌ ప్రక్షాళయామి। ఆచమనీయమ్ సమర్పయామి॥౧౪॥ (వండిన వంటకములు మన్నగునవి నివేదన చేయవలెను)

మం॥ ఓమ్ నాభ్యా ఆసీదన్తరిక్షమ్। శీర్ష్ణోద్యౌస్సమవర్తత।
పద్భ్యామ్ భూమిర్దిశశ్శ్రోత్రాత్। తథా లోకాగ్‌మ్ అకల్పయన్॥

పూగీఫలైస్స కర్పూరైర్నాగవల్లీ దళైరుత్యమ్। ముక్తాచూర్ణేన సంయుక్తమ్ తామ్బూలమ్ ప్రతిగృహ్యతామ్। తామ్బూలమ్ సమర్పయామి ॥౧౫॥ (తామ్బూలమ్ సమర్పింఇచ్చవలెను)

మం॥ ఓమ్ వేదాహమేన్తమ్ పురుషమ్ మహాన్తమ్।

ఆదిత్యవర్ణమ్ తమసస్తు పారే। సర్వాణి రూపాణి విచిత్య ధీరః।

నామాని కృత్వాఽభివదన్ యదాస్తే॥

శ్లో॥ నీరాజనమ్ గృహాణేదమ్ పఞ్చవర్త సమన్వితమ్।

తేజోరాశే మయాదత్తమ్ గృహాణత్వ సురేశ్వర॥

శ్రీ సత్యనారాయణస్వామినే నమః ఆనన్ద కర్పూర నీరాజనమ్ దర్శయామి ॥౧౬॥ (కర్పూరము వెలిగిఇచ్చవలెను)

మన్త్రపుష్పమ్

ఓమ్ ధాతా పురస్తాద్యముదాజహార। శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః।
తమేవమ్ విద్వానమృత ఇహ భవతి। నాన్యఃపన్థా అయనాయ విద్యతే॥ ౧॥

ఓమ్ రాజాధిరాజాయ ప్రసహ్య సాహినే।నమో వయమ్‌వై శ్రవణాయ కుర్మహే।
సమేకామాఙ్కామకామాయ మహ్యమ్। కామేశ్వరోవై శ్రవణో దదాతు।
కుబేరాయవై శ్రవణాయ। మహారాజాయ నమః॥ ౨॥

మల్లికాజాజి కుసుమైశ్చమ్పకైః తులసీదళైః।
పుష్పాఞ్జలిమ్ ప్రదాస్యామి లక్ష్మ్యా సహజగత్ప్రభో ॥ 3॥

శ్రీ సత్యనారాయణస్వామినే నమః సువర్ణ మన్త్రపుష్పమ్ సనుర్పయామి॥
(అక్షతలు పూవులు స్వామికి సమర్పిఞ్చవలెను)

యానికానిచ పాపాని జన్మాన్తర కృతానిచ। తానితాని ప్రణశ్యన్తి ప్రదక్షిణ పదే
పదే। పాపోఽహమ్ పాపకర్మాఽహమ్ పాపాత్మా పాపసమ్భవ గ్రాహిమామ్
కృపయాదేవ శరణాగత వత్సల। అన్యథా శరణమ్ నాస్తి త్వమేవశరణమ్
మమ। తస్మాత్కారుణ్యభావేన రక్షరక్ష జనార్ధన॥ ౪॥

ప్రదక్షిణమ్ కరిష్యామి సర్వభ్రమ నివారణమ్। సంసారసాగరాన్మామ్
త్వముద్ధరస్వ మహాప్రభో॥ ౫॥

శ్రీ సత్యనారాయణస్వామినే నమః॥ ఆత్మప్రదక్షిణ నమస్కారాన్
సమర్పయామి॥ (ప్రదక్షిణ నమస్కారములు చేయవలెను)

ఛత్రమ్ ధారయామి। చామరమ్ వీచయామి। గీతమ్ శ్రావయామి। నృత్యమ్
దర్శయామి। ఆన్దోళికామారోహయామి।సమస్త దేవోపచారాన్సమర్పయామి।
రాజోపచారాన్సమర్పయామి॥

ప్రార్థన

శ్లో॥ అమోఘమ్ పుణ్డరీకాక్షమ్ నృసింహమ్ దైత్యసూదనమ్।
హృషీకేశమ్ జగన్నాథమ్ వాగీశమ్ వరదాయకమ్।
సగుణఞ్చ గణాతీతమ్ గోవిన్దమ్ గరుడధ్వజమ్।
జనార్దనమ్ జనానన్దమ్ జానకీ వల్లభమ్ హరీమ్॥ ౧॥

శ్లో॥ ప్రణమామి సదాభక్త్యా నారాయణమజమ్ పరమ్।
దుర్గమే విషమే ఘోరేశత్రుణాపరిపీడితే।
విస్తారయతు సర్వేషు తథారిష్ట భయేషుచ।
నామాన్యేతాని సఙ్కీర్త్య ఫలమీప్సితమాప్నుయాత్॥ ౨॥

శ్లో॥ సత్యనారాయణమ్ దేవమ్ వన్దేహమ్ కామదమ్ ప్రభుమ్।
లీలయా వితతమ్ విశ్వమ్యేనతస్మైనమో నమః॥ ౩॥

శ్రీ సత్యనారాయణస్వామినే నమః। ప్రార్థన నమస్కారాన్సమర్పయామి॥
(పైశ్లోకములు చదివి సమస్కరిఞ్చవలెను)

శ్లో॥ ఇదమ్ ఫలమ్ మయాదేవ స్థాపితమ్ పురతస్తవ।
తేనమే సఫలప్రాప్తిర్భవే జ్జన్మని జన్మని
శ్రీ సత్యనారాయణస్వామినే నమః॥ ౧॥
ఫలమ్ సమర్పయామి।

(ఈ ఫలమును సమర్పిఞ్చునపుడు మనోవాఞ్ఛితార్థమును మనసా స్వామికి విన్నవిఞ్చుకొని ఫలమును సమర్పిఞ్చి ఆ ఫలమును సమర్పిఞ్చినవారే భుజిఞ్చవలయును)

శ్లో॥ యశ్యస్మృత్యాచ నామోక్త్యా తపః పూజా క్రియాదిషు।
న్యూనమ్ సమ్పూర్ణతామ్ యాతి సద్యోవన్దే
తమచ్యుతమ్॥౨॥

శ్లో॥ మన్త్రహీనమ్ క్రియా హీనమ్ భక్తి హీనమ్ జనార్ధనః
యత్పూజితమ్ మయాదేవ పరిపూర్ణమ్ తదస్తుమే॥ 3 ॥
(అక్షతలు నీరు చేతియన్దిడుకుని విడుపవలయును)

అనయాధ్యానావాహనాది షోడశోపచార పూజయా భగవాన్ సర్వాత్మకః పరివార సమేతః శ్రీ సత్యనారాయణ దేవతా సుప్రీతో సుప్రసన్నో వరదోభవతు॥
(అక్షతలు, నీరు చేతియన్దిడుకుని వదలవలెను. భార్యతో కలసి పూజ నాచరిఞ్చిన భర్త అక్షతలు చేతియన్దు గ్రహిమ్పు భార్య నీరుపోయవలెను.)

శ్రీ సత్యనారాయణ ప్రసాదమ్ శిరసాగృహ్ణామి
(పూజా పుష్పములు శిరసున ధరిఞ్చవలెను)

శ్రీసత్యనారాయణ వ్రత కథ - ప్రథమాధ్యాయము

శ్రీమన్తమును సస్యశ్యామలమునగు భరతఖణ్డమునన్దు నైమిశారణ్యము గలదు. అన్దు శౌనకాది మహామునులు సూతమహర్షిని గాఞ్చి నమస్కరిఞ్చి, మహాత్మా! సమస్త రోగాది పీడలను నశిమ్ప జేయునదియు, కామితములు సిద్ధిమ్పచేసి మోక్షమున కలుగ జేయునదియునగు వ్రతరాజమును తెలియజేయమని కోరిరి. అన్త సూతమహర్షి, ఓ మునులారా! నేడు మీరు నన్నడిగిన ప్రశ్నమును పూర్వము నారదమహర్షి విష్ణుమూర్తి నడిగెను. అదెట్లు సమ్భవిఞ్చెననగా, నిత్యసఞ్చారి యగు నారడడు చతుర్దశ భువనములు తిరుగుచు భూలోకమునకు వచ్చెను. అప్పుడు భూలోకమన్దలి జనులు బహుకష్టములు పడుచు పూర్వకర్మాను భవముచే జన్మిఞ్చుచు బాధలు పడుచున్డుటగాఞ్చి, హృదయము ద్రవిఞ్చగా, మానవులు తరిఞ్చుటకు మార్గము తెలియనెఞ్చి శీఘ్రముగా వైకుణ్ఠమున కేగెను. వైకుణ్ఠమున శ్రీమ్నారాయణుడు, ఆదిలక్ష్మి పాదములొత్తుచున్డగా, బ్రహ్మదేవుడు వేద మన్త్రములు పఠిఞ్చుచున్డ పాలకడలియన్దు శేషశయ్యపై పవళిఞ్చియున్డుట గాఞ్చి "దేవదేవా! దీనబన్ధు! ఆదిమధ్యాన్తరహితా! చిదానన్దరూపా! భక్త జనకల్పద్రుమా! యోగీశ్వరా! నమోనమః" అని స్తోత్రము చేసెను. అన్త శ్రీమ్నారాయణుడు నారదుఁగాఞ్చి ప్రసన్న వదనముతో కలహభోజనులకు కుశలమేకదా; విశేషములు తెలియజెప్పమని ఆదేశిమ్ప నారదుడు, కమలనాభా! ఒకానొక జటిలమగు సమస్యకు తరణోపాయ మెరుఙ్గగోరి వచ్చితిని. అన్ని లోకములన్దు భూలోకముత్తమము. అన్దు మానపులు అనేక కష్టములు పొన్దుచున్నారు. కొన్దరు పాపకర్ములగుచున్డిరి. అట్టివారి కష్టములఁబాపతగునుపాయము సెలవీయమని ప్రార్థిఞ్చెను. నారద వచనమునకు శ్రీమహావిష్ణువు మిగుల సన్తసిఞ్చి వత్సా! నారదా! లోకకళ్యాణార్థమై నీవడిగిన ప్రశ్న మిగుల ప్రశంశ నీయము, చతుర్దశ భువనముల యన్దును పొన్దశక్యముకాని యొక మహా వ్రతమున్నది. అద్దాని నిప్పుడు

వివరిఞ్చుచున్టిని సావధాన మనస్కుడవై యాలిమ్పుము. ఇప్పుడు నేజెప్పబోయెడి వ్రతమును యథావిధి ఎవ్వరైన నాచరిఞ్చరేని వారు ఇహమన్దు సమస్త సుఖములనుభవిఞ్చి అన్త్యమున మోక్షము నొన్దుట తథ్యము. ఈ వ్రతమాచరిఞ్చు విధము, కాలము, ఆచరిఞ్చిన వారికి కలిగెడి సత్ఫలితములు వినుము. ఈవ్రతమును మాఘ, వైశాఖ, కార్తిక మాస ములయన్దు ఏకాదశీ, పూర్ణిమల యన్దుగాని, పఞ్చాఙ్గ శుద్ధిగల ఏ శుభదినము నన్దుగాని మరి ఏ ఇతర మాసముల యన్దుగాని ఆచరిఞ్చిన మనః క్లేశములు శాన్తిఞ్చి దారిద్ర్యము నశిఞ్చి, సకల సమ్పత్సమృద్ధి కలుగును.

ఈ వ్రతమాచరిఞ్చు దినమున వేకువనే లేచి కాలకృత్యములు తీర్చుకుని మనసా సత్యదేవుని ప్రార్థిఞ్చి సాయఙ్కాలము స్నానమాచరిఞ్చి పూజామన్దిరమును గోమయముచే శుభ్రపరచి, రఙ్గవల్లులు తీర్చిదిద్ది, చక్కని నూతన వస్త్రముఞ్చి, అన్దుపై బియ్యముపోసి, మధ్యభాగమునన్దు పఞ్చపల్లవములుఞ్చి, మీది భాగమున శ్రీసత్యనారాయణ స్వామివారి ప్రతిమను బఙ్గారముతో గాని, వెన్డితో గాని లేక రాగితో చేయిఞ్చిగాని తమలపాకు అన్దుఞ్చవలెను. మున్దుగా కలశ మన్దలి వరుణదేవుని పూజిమ్పవలయును అనన్తరము పఞ్చలోక పాలకులను, అధిదేవతా ప్రత్యధి దేవతా సహిత ఆదిత్యాది నవగ్రహములను, ఇన్ద్రాద్యష్ట దిక్పాలకులను ఆరున్ధతీసహిత వసిష్ఠాది సప్తర్షులను, గరుత్మన్తుడు, ధన్వన్తరి వాస్తుపురుషులను, క్షేత్రపాలక, అభయఙ్కర, త్ర్యమ్బకమూర్తులను నామత్రయమును ఆవాహనము చేసిన తదుపరి శ్రీసత్యనారాయణస్వామి వారిని కలశభాగమున సమన్త్రకముగ ఆవాహనచేసి పూజిఞ్చవలయును.

నారదా! ఈవ్రతమును స్త్రీ, పురుష భేదము లేక ప్రతి మనుజుడును చేయవచ్చును. ఈ వ్రతమునకు విధిగా అరటిపన్డ్లు, నేయి, గోధుమ నూక, పఞ్చదార ప్రసాదముగ నివేదన చేయవలయును. నిర్మలమనస్సుతో వ్రతమాచరిఞ్చి, ఆచార్య బన్ధు మిత్ర పరివారముతో కథాశ్రవణానన్తరము నివేదన చేయబడిన ప్రసాదమును భక్తితో

గ్రహిమ్పవలెను. ఈ వ్రతమును దేవాయాదిపుణ్యస్థలముల యన్దును, పుణ్యక్షేత్రముల యన్దును, గఙ్గా గోదావర్యాది నదీతీకములయన్దును గావిఞ్చిన మఞ్చిది. వీలుకానియెడల స్వగృహమన్దుగాని, నివాసగృహమునన్దుగాని శాన్తచిత్తులై చేయవలయును. వ్రతమును పరిసమాప్తి నొన్దిఞ్చి, ఆచార్యుని దక్షిణ తామ్బూలాది సేవలచే సన్తృప్త పరుపవలయును.

ఇతి స్కాన్ద పురాణే, రేవాఖణ్డే సత్యనారాయణ స్వామి వ్రతాయామ్

ప్రథమాధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - ద్వితీయోధ్యాయము

పౌరాణికా గ్రేసరున్డగు సూతమహర్షి, శౌనకాది మునులనుద్దేశిఞ్చి, పూర్వము ఈవ్రతమెవ్వరిచే చేయబడి సకలసౌభాగ్య ములు పొన్దుటకు కారణభూతమాయెనో సవిస్తరముగ వివరిఞ్చెద. సావధానులై వినున్డని చెప్పఁదొడగెను.

అక్షీణ మోక్షధామగు కాశికాపురమునన్దు వేదవిదు డైన ఒకానొక విప్రోత్తముడు దారిద్ర్యముచే బాధలు పడుచున్డెడివాడు. అవ్విప్రుని దుఃఖము జూచి కరుణా హృదయుడగు సత్యదేవుడు వృద్ధబ్రాహ్మణాకృతిని ధరిఞ్చి ఆదరముతో, పేదబ్రహ్మణునితో, భూసురోత్తమ! వేదవేదాఙ్గములు చదివి తత్త్వమును కూలఙ్కషముగ నెరిగి నీవిట్లెన్దుకు బాధచెన్దుచున్టివి? సవిస్తరముగ తెలిపిన, నాయోపిన సహాయము గావిఞ్చెదనని పలికిన, బ్రాహ్మణుడు మహానుభావా! నీచెప్పినదన్తయు సత్యము దుర్భరమగు దారిద్ర్యబాధతో బిక్షాటనముచే కాలము వెళ్ళబుచ్చుచున్టిని, నాయీదారిద్ర్యము పోవుటకు తగునుపాయము చేసెదవేని మిగుల సన్తసిఞ్చువాడనని సవినయముగా మనవిచేసెను. అన్త వృద్ధ బ్రాహ్మణుడు, పేదవిప్రుని సత్యవచనములకు మగ్ధుడై సకలకామ్యములొసఁగు నట్టిదియు, సకల దుఃఖముల బాపునట్టిదియునగు సత్యనారాయణరూప శ్రీ విష్ణువు యొక్క వ్రతమాచరిఞ్చిన నీకామికములు తప్పక ఈడేవన్న, ఆవిధానమునుపదేశిఞ్చి తిరోహితుడయ్యెను.

అద్భుతమగు ఈ సఙ్ఘటనకు బ్రాహ్మణుడు అచేతనుడై పిదప తెలిసి,దృఢచిత్తముతో మరుదినము వేకువనేలేచి కాలకృత్యమ్బులు, అనుష్ఠానమ్బులు పూర్తిగావిఞ్చుకుని, సత్యదేవుని మనమునన్దు ప్రతిష్ఠిఞ్చుకుని, ఈ దినము లభిఞ్చిన ధనముతోనే సత్యనారాయణ వ్రతము చేసెదనని మనమునన్దు సఙ్కల్పిఞ్చుకుని యథాప్రకారము భిక్షాటనకై బయలుదేరెను. ఆ దినమున సత్యదేవుని మహిమచే ఆ బ్రాహ్మణునికి

మిక్కిలి ధనము లభించెను. లభించిన సర్వధనమును వెచ్చించి సాయంకాలమున యథావిధిగా వ్రతమాచరించెను. తత్ప్రభావమువలన విప్రుని దారిద్ర్యము తీరిపోయెను. బ్రాహ్మణుడు నాడు మొదలుగ కల్పోక్తప్రకారము జీవితాన్తము సత్యనారాయణ వ్రతమాచరించుచు, అన్త్యమున మోక్షము నొన్దెను అని తెలిపి సూతుడు శౌనకాది మహామునులతో ఈ వ్రతమును వర్ణవివక్షత లేక ఎవ్వరైనను చేయవచ్చును. అట్లు గావించి తరించినవారి చరిత్రము నుద్ఘాటిన్తును. ఈనే చెప్పబోవు నది మున్దు వారికి ఆదర్శమగను ఉదాహరణ ప్రాయముగ నున్డగలదు.

పైనుదాహరించినవృత్తాన్తమన్దలి బ్రాహ్మణుడు ఒకనాడు తన విభవమునకు తగునట్లు వ్రతమాచరించుచున్డ ఆ దినమున ఒక కట్టెలు కొట్టుకొనువాడు నెత్తిపైనున్న కట్టెలమోపును దాపులనుంచి లోనికేగెను దాహము తీర్చుకొనుటకు. అచ్చటి పూజావిశేషములు గాంచి, వారిచ్చిన ప్రసాదమును గ్రహించి అవ్విప్రోత్తముతో స్వామీ! మీరుచేసి న పూజ ఏమి? దీనివలన ఫలితమేమి? అన్దరును చేయవచ్చునా? యని ప్రశ్నించెను. బ్రాహ్మణుడు, ఓయీ! ఇది సత్యదేవుని వ్రతము. ఇది అన్ని కోర్కెలను తీర్చును. దీనిని వీరు వారు యనక ఎల్లరును చేయవచ్చునని, చేసెడి విధానమును తెలిపి అతనికి భోజనము పెట్టి పమ్పెను.

కట్టెలమ్ము వాడు ఇదియన్తయు మననము గావించుకుని మరుదినము భక్తసులభుడగు సత్యదేవునుద్దేశించి, స్వామీ! ఈదినము కట్టెలమ్మగా వచ్చిన ధనముతో నీ వ్రత మాచరించు వాడనని మ్రొక్కుకుని, ఎప్పటివలె కట్టెలమోపు నెత్తుకొని ధనికులున్డెడి ప్రాన్తమునకు వెడలి *"కట్టెలు-కట్టెలు-ఎండుకట్టెలు"* అని తిరుగు చున్డ, ఒకానొక గృహమునున్డి ఒక బ్రాహ్మణి కట్టెల వానిని పిలచి, ఇన్టవేయించుకుని, మూల్యమెన్తయని యడిగెను రెన్డు రూప్యములని చెప్ప, ఆమె తన భర్తను రెన్డు రూప్యములు కట్టెల కివ్వమని యడుగ ఆయన సన్దుగ పేటికనున్డి తీసి ఇచ్చెను. ఆమె ఆధనమును కట్టెలవానికిచ్చెను. అవి బఙ్గారు మొహరులగుట గాంచి, కాష్ఠ విక్రేత

దిగ్భ్రమ చెన్ది, అమ్మా ఇవి బఙ్గారు మొహరులుగాని, రూప్యములుగావు, తమరు ఇవితీసుకొని నాకు రెన్డు రూప్యములు మాత్రమిప్పిమ్పుడని చెప్ప, ఆమె తన భర్తకు విషయము తెలిపెను. ఆగృహమేధి ఓసీ! ఇచ్చినది పుచ్చుకొనుట మన యాచారము కాదు.వాని అదృష్టము మఞ్చిది. వాటిని తీసుకెళ్ళమని పలికెను. బ్రాహ్మణి ఆప్రకారము చేయ,కాష్ఠవిక్రేత ఆశ్చర్యపడుచు ఆహా!ఇదియన్తయు సత్యదేవుని మహిమయే సన్దితాములేదు అని వేయిభఙ్గుల సత్యదేవునికి నమస్కరిఞ్చి బ్రాహ్మణులను రావిఞ్చి వ్రతమాచరిఞ్చి, సుఖమ్ముబన్డి, అన్త్యమున వైకుణ్ఠమున కరిగెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్
ద్వితీయోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - తృతీయోధ్యాయము

సూతుఁడు శౌనకాది మునులతో, ఇన్తవరకు సత్యనారా యణ వ్రతవిధానము, మహత్మ్యము, ఏమనుజుడైనను చేయవచ్చునని తెలిపెడి వృత్తాన్తమ్ములు వినియున్టిరి. ఇప్పుడు సత్యనారా ణ వ్రతము చేయుదనని మాట తప్పిన వారికి సత్యదేవుఁడు జ్ఞానోదయము కలిగిఇఞ్చు విధమును, అటులనే వ్రతసమాప్తి కాకున్డగనే మధ్యలో లేచి వెళ్ళుట తగదను నీతి నుపదేశిఞ్చెడి ఇతివృత్తమును వివరిన్తును.

పూర్వము భద్రశీలా నదీతీరమున ఉల్కాముఖుడను రాజు కలడు. ఆ మహీపతి జనరఞ్జకముగ రాజ్యము చేయుచున్డెను. అతనికి సన్తానము కలుగలేదు. ఆలోటు సత్యనారాయణ వ్రతమాచరిఞ్చిన తీరునని దైవజ్ఞులు తెలుప, రాజు భార్యాద్వితీయుడై భద్రశీలానదీ తీరమ్మున వ్రతమాచరిఞ్చి, సత్సాన్తానముఁబడసెను. ఆది మొదలు ప్రతిమాసము నన్దును క్రమము తప్పక ఏకాదశీ,పూర్ణిమలయన్దు యధావిధి వ్రతమాచరిఇఞ్చు చున్డెడివాడు. ఒక నాడు రాజు వ్రతమాచరిఇఞ్చుచున్డెను. **"సాధు"** వను పేరుగల యొక వర్తకున్డు, నదీతీరమ్మున అత్యన్త వైభవముతో రాజు వ్రతమాచరిఇఞ్చు చున్డుటగని, కానుకలను గ్రహిఞ్చి, రాజునొద్దకుబోయి సమర్పిఞ్చి, నమస్కరిఞ్చి, ఓ రాజా! తామాచరిఞ్చిన ఈ పూజ ఏమి? దీనివలన కలుగు ఫలితమేమి? సవిస్తరముగ దేవరవారనుగ్రహిఞ్చి చెప్పవలయునని ప్రార్ధిమ్ప రాజు సన్తోషమనస్కుడై ఓయీ వర్తకశిఖామణీ! సాధూ! నేచేయునది సత్యనారాయణ వ్రతము, సన్తానహీనుడనగుట ఈవ్రతమాచరిఞ్చి సన్తానమును పొన్దితిని. అన్తేగాక ఈవ్రతము చేయువారలకు సకల సమ్పత్సుఖములు కల్గునని తెలుపగా వర్తకుడు మిగుల సన్తసిఞ్చి రాజొసఙ్గిన ప్రసాదమును స్వీకరిఞ్చి తనకు సన్తానము కలిగిన శ్రీ సత్యనారాయణ వ్రతమాచరిన్తునని సఙ్కల్పిఇఞ్చుకుని, వర్తకము ముగిఇఞ్చుకుని కతిపయదినమ్ములకు నిజనగరము చేరెను.

ఇన్ని కరిగి తనకు సన్తానము కలిగిన ప్రతమాచరిన్తునని భార్య యగు లీలావతితో చెప్పెను. అన్త కొన్తకాలమునకు లీలావతి గర్భము ధరిఇ్చి శుభలగ్నమున నొకస్త్రీ శిశువును కనెను. పుట్టినది మొదలు శుక్ల పక్ష చన్ద్రునివలె దినదిన ప్రవర్ధమాన మగుమన్న ఆబిడ్డకు ***"కళావతి"*** యని నామముఇ్చిరి. ఇట్టి శుభ సన్తోషసమయమున లీలావతి పెనిమిటిఁగాఇ్చి, మనకు సన్తానము కలిగిన సత్యనారాయణ వ్రతమాచరిన్తు మని యున్టిమి. వ్రత మెప్పుడాచరిన్తుమని యడుగ లోభియగు సాధువు ఇప్పుడు తొన్దర ఏమొచ్చినది పిల్ల యుక్తవయస్కురాలైన పిమ్మట చేయ వచ్చునని పలికెను. యుక్తవయస్సు వచ్చినపిమ్మట భార్య హెచ్చరిమ్ప అయిన ఆలస్యమెలాగు అయినది పిల్ల వివాహసన్దర్భమున చేయుదమని పలికి, ఒక్కగానొక్క పిల్లయగుటచే, ఇల్లరికమునకిష్టపడు యోగ్యుడైన వరుని విచారిఇ్చుమని తన దూతలను పమ్పెను. యజమాని పనుపున పోయిన దూతలు ఒక వైశ్యయువకుని గాఇ్చి తదీయబుద్ధి రూపసమ్పదకలరి, యజమాని ఆదేశానుసారము యువకుని అఙ్గీకారము వడసి అతనిని వర్తకుడగు సాధు గృహమునకు గొమ్పోయిరి. వర్తకుడు అతనిని తగిన వరునిగా భావిఇ్చి కుమార్తె యగు కళావతి నొసఙ్గి పరిణయము గావిఞ్చెను. వివాహసమయమన్దును సత్యనారాయణ వ్రతమును విస్మరిఇ్చుటచే సత్యదేవుడు వర్తకునకు అసత్యవచనము వలన కలుగు ఫలితమును తెలియ జేయుటకు సఙ్కల్పిఞ్చెను.

అల్లుడు సత్సఙ్గములతో కాలము గడుపుచుఁటగాఇ్చి పరమ లోభియు, ధన సముపార్జనయే పరమార్ధముగా గల సాధువు ఆలోచిఇ్చి అల్లుని వర్తకము నిమిత్తమై తన కూడ ఓడలపై దేశాన్తరములకు ప్రయాణము తలపెట్టెను. అట్లు ప్రయాణిఇ్చుచు వారు సముద్ర తీరమన్దుగల రత్నసానుపురమును చేరిరి. ఆ పురమున వర్తకమును మిగుల లాభసాటిగచేసి మిక్కిలి ధనము సమ్పాదిఇ్చి తిరుగ స్వగ్రామము చేరు తలమ్పుతో అనాటికి విడిదిలో విశ్రాన్తి తీసుకొనుచున్డిరి. ఇదే సమయమని

సత్యదేవుడు ***"దారుణమ్ కఠినమ్– చాస్య మహద్దుఃఖమ్ భవిష్యతి"*** అని శపిఞ్చెను. అర్ధరాత్రమున ఆపురమేలు చన్ద్రకేతు మహారాజుయొక్క కోశాగారమున ఇద్దరు దొఙ్గలను సృష్టిఞ్చి దోపిఞ్చెను. భగవన్నియోగమున చోరులు బయటకు వెళ్ళుచూ రాజభటులను మేల్కొలుపుటకై కొన్త సవ్వడి చేసి వారు చూచుచున్డ పలాయనము చిత్తగిఞ్చిరి. రాజభటులు ఆ చోరులను గాఞ్చి పట్టుకొనుటకై వివిధాయుధములు ధరిఞ్చి వెన్ట బడిరి. చోరులు భగవన్నియోగమున ఈ వైశ్యులు నిదురబోవుచున్డు స్థలమునకు వచ్చి వారి వద్ద రాజధనముగల మూటలను వదిలివేసి అన్తర్హితులైరి. అన్తలో రాజభటులక్కడకి వచ్చి రాజధనము గాఞ్చి, పన్డుకొన్న వైశ్యులను చోరులుగా భావిఞ్చి ఎన్త మొరపెట్టుకున్నను లక్ష్యము సేయక, కాలు సేతులు విరచికట్టి, రాజసమ్ముఖమునకుగొమ్పోయి, రేనికి సఙ్గతి వివరిఞ్చిరి. రాజు దైవ మాయచే సమ్మోహితుడై, ఇతరమ్బేమియు విచారిమ్పక, ధనమును కోశాగారమన్దు, నిన్దితులను కారాగారమన్దు వారి సర్వస్వము కోశాగారమన్దును యుఞ్చునట్టాజ్ఞాపిఞ్చి, విశ్రమిమ్పబోయెను.

ఇదే సమయమన్దు వర్తకుని స్వగ్రామమన్దు ఆతని ఇల్లు దొఙ్గలచే దోచబడుటచే భార్యా పుత్రికలు నిరాధారులైరి. ఆ తల్లీ కుమార్తెలు అన్నోదకములకు అలమటిఞ్చిన వారై అల్లల్లాడు చున్డిరి. ఇట్టి స్థితిలో కుమార్తెయగు కళావతికి ఒకనాడు ఒక సమ్పన్న గృహమన్దు ఏదియో కార్యము జరుగుచున్డగా అచ్చటకు పోయెను. ఆ యిన్ట సత్యనారాయణ వ్రతము జరుగుచున్డెను. కళావతి భక్తిశ్రద్ధలతో వ్రతము సమాప్తి అగునన్తవరకు యున్డి, తీర్ధ ప్రసాదములను స్వీకరిఞ్చి, మిగుల ప్రొద్దుపోయి ఇన్టికి చేరుకొనెను. తల్లి కుమారితను "వయసులో నున్నదియు, వివాహితయునగు స్త్రీ ఇన్త ప్రొద్దు పోవువరకు తిరుగవచ్చునా! ఎక్కడకు వెడలితివి" అని అడుగగా కళావతి అమ్మా! నేడొక సమ్పన్నుని ఇన్ట సత్యనారాయణవ్రతమను పేరుగల వ్రతమును చేయుచున్డిరి. నేనక్కడనే యున్డి ప్రసాదము తీసుకవచ్చితిని అని

చెప్పెను. అన్త తల్లి అమ్మాయీ! మీ తన్డ్రిగారు ఈ వ్రతమును చేసెదమని చెప్పి చేయక పోవుట వలననే మనకిన్ని కష్టములు దాపురిఞ్చినవని ఇప్పుడు గ్రహిఞ్చితిని. అక్కడ మీ తన్డ్రిగారు నీ పెనిమిటి ఏలాగున్న వారోయని ఆరాటము గల్గుచున్నది. ఏమైనను నేను మాత్రము సత్యనారాయణ వ్రతమును తప్పక చేసెదను. అటులయిన మనన్దరి కష్టములు తీరునని సత్యదేవుని గూర్చి ప్రార్థిఞ్చెను.

కరుణాసముద్రుడగు సత్యదేవుడు సాధ్వీమతల్లి ప్రార్థన నాలిఞ్చి వెన్టనే చన్ద్రకేతు మహారాజు స్వప్నమన్దు సాక్షాత్కరిఞ్చి, "ఓ రాజా! రాత్రి నీవు బన్ధిఞ్చిన వారు చోరులు కారు వారు వర్తకులు, నా భక్తులు. ఇదన్తయు నాచే కల్పితమగు మాయ. అన్దుచేత నీవు వెన్టనే వారిని విడుదల చేసి సగౌరవముగ వారి స్థానమునకు వారి ధనమునిచ్చి సాగనమ్పుము", అని ఆదేశిఞ్చెను. రాజు విస్మయముతో లేచి వేకువనె మన్త్రి పురోహితుల రావిఞ్చి కలవృత్తాన్తము నివేదిమ్ప మన్త్రి పురోహితులు ఏక కణ్ఠముతో "మహారాజా! సత్యదేవుని మహిమాతిశయముల వర్ణిఞ్చుటకు ఆది శేషు వైనను అశక్తుడు, మనమెన్త. స్వామి ఆదేశానుసారము నడచుట మన తక్షణ కర్తవ్యము" అని యుపదేశిఞ్చిరి. రాజు పరిజనమును పమ్పి కారాగారమన్దున్న వైశ్యులకు సమ్స్కారములుచేయిఞ్చి నూతన వస్త్రములు ధరియిమ్పజేసి, నిన్డు సభలో విషయము వివరిఞ్చి, క్షమాభిక్ష నర్థిఞ్చి, వారిధనముతో మరి యన్త ధనమును తన కోశాగారము నుఞ్చి తీసి ఇచ్చి సగౌరవముగ సాగనమ్పెను. వైశ్యులు తొలుత మరి ఏమి శిక్ష పడునోయని భయము చెన్ది, జరిగినదానికి విభ్రాన్త చేతస్కులై నోటమాటలేక నిలువబడిరి. తదుపరి సత్యదేవునియొక్క లీలావిలాసమును, తన పొరపాటును సాధువు గ్రహిఞ్చి సత్యవ్రతము చేయుట యన్దు కోరికగలవాడై అల్లునితో గూడ నిజనగరాభిముఖుడై బయలుదేరెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్

తృతీయోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - చతుర్థోఽధ్యాయము

అనన్తమగు కష్టసాగరమును తరిఇంచ్చిన సాధువు, అల్లుడు వరివారముతో విశేష ధనసమ్పదతో సుముహూర్తమున నిజనగరాభి ముఖులై బయలుదేరిరి. కొన్తదూరము వెడలిన పిమ్మట పడవలకు లఙ్గర్లు దిమ్పిఇంచ్చి విడిదిచేసెను. సత్యశివుడు వీరిని పరీక్షిమ్పగోరి సన్యాసి రూపుధరిఇంచ్చి సాధువుతో మీ పడలయన్దేమి గలదని ప్రశ్నిఇంచ్చెను. అన్త సాధువు నిజము చెప్పిన, సన్యాసికి ఏమైన ఇవ్వవలసి వచ్చునని పరమ లోభము, ధనమదము తోడుకాగా ''*మా పడవలయన్దు ఆకలు, లతలు, తివ్వలు తప్ప మరేమియు లేవు*'' నీవు మానున్డి ఏమియు ఆశిఇంచ్చక వెళ్ళుమని పలుకగా సన్యాసి ***"సత్యమ్భవతు తేవచః"*** నీవాక్కు నిజమగుగాక యని పలికి సున్తదూరముననున్న అశ్వద్ధ వృక్షచ్ఛాయను విశ్రమిఇంచ్చెను.

సాధువు నిత్యకర్మములు ముగిఇంచ్చుకుని తిరిగి చూచిన పడవలు తేలియున్టగాఇంచ్చి మిక్కిలి ఆశ్చర్యములో పరుగునబోయి అన్దుచూడ పడవలన్నియు ఆకులు, లతలు, తీవలతో నిన్డియున్ట గాఇంచ్చి ఆవేశము, ఆవేదన భరిమ్పలేక మూర్ఛవోయెను. కొన్తవడి తెలివి తెచ్చుకుని గున్డెలు బాదుకుని ఏడ్వసాగెను. ఆదినుఇంచ్చి ఈ వ్యవహారమన్తయు చూచుచున్న అల్లుడు అన్తయు సన్యాసి యొక్క ప్రభావముగా దలఇంచ్చి మామ నూరడిఇంచ్చి, సన్యాసి కాళ్ళపై బడి క్షమాభిక్ష నర్థిమ్పమని యువదేశిఇంచ్చెను. సాధువు ''*ఇఙ్కెక్కడి సన్యాసి, ఎటు నున్డి వచ్చి ఎటుపోయెనో, ఎట్లు, తెలియనగును, ఎవరి నడుగు వాడ*'' నని విలపిఇంచ్చగా, అల్లుడు ఆ సన్యాసి, అల్లదే ఆ కనపడుచున్న అశ్వద్ధ వృక్షచ్ఛాయను విశ్రమిఇంచ్చియున్నవాడు, పదమని మామను అచ్చటికి గొమ్పోయెను. అల్లుని మాటను విని, సన్యాసిని సమీపిఇంచ్చి, మహానుభావా! మిమ్ములను పరిహసిఇంచ్చినన్దులకు తగు గుణపాఠమును నేర్చితిని. దయచేసి మాయన్దు కృపవహిఇంచ్చి మమ్మాదరిమ్పుడు. ఇఙ్కెన్నడు ఏరినిగాని పరిహసిఇంచ్చనని

కాళ్ళపైబడ, దయార్ద్ర హృదయుడగు సత్యదేవుడు త్రికాలజ్ఞుడగు యతివోలె *"ఓయీ! నీవు సత్యనారాయణ వ్రతము చేసెదనన్న చేయుట బుద్ధిపూర్వకముగ మానివేయుటయే గాక, అసత్యవచనుడవ యితివి అద్దువలన అద్దేవదేవుని మాయచే నీకిన్ని కష్టములు కలిగినవి. ఇకముద్దు ఎన్నడును అసత్యవచనడవుకాక పెద్దలను పూజ్యులను ధన మదముతో పరిహసిమ్పక, పూర్వపు వచనమును జ్ఞప్తియన్దిడుకుని సత్యనారాయణ వ్రతమాచరిమ్పుము శుభము కలుగ గలదని"* దీవిఞ్చి అన్తర్హితుడయ్యేను.

అప్పటివరకు తనతో మాట్లాడుచున్దిన సన్యాసి తన్ను దీవిఞ్చి అన్తర్హితుడగుట గాఞ్చి, దిగ్భ్రమచెన్ది, తన పడవలపై దృష్టి మళ్ళిఞ్చి చూచిన అవియన్నియు పూర్వపుస్థితిని బొన్దుట గాఞ్చి, ఆ సన్యాసిని సత్యదేవునిగ తలచి, *"ఎదుటబడిన భగవన్తుని తెలియలేకపోతిని"* అని మిగుల చిన్తిఞ్చి, కనీసము దేవునితో మాటలాడి నన్దులకు, ఆశీర్వాదము పొన్దినన్దులకు ఎన్తయు సన్తసిఞ్చి, మనమునన్ను లోభ, మోహాది గుణముల నొక్కసారిగ పరిత్యజిఞ్చి తేలికనడిన మానసముతో సత్యదేవుని మనసాధ్యానిఞ్చి పడవలకు లఙ్గర్లెత్తిఞ్చి, నిజనగరాభిముఖుడై మజిలీలు గావిఞ్చక బయలుదేరెను. అచిరకాలములోనే నావలు రత్నపురీతీరము చేరెను. తీరము సమీపిఞ్చినన్త సాధువు దూతలను పిలచి మీరు మున్దుగా గృహమునకేగి అన్దరము సురక్షితముగ చేరితిమని, మనవారికి తెలియజెప్పి తోడ్కొనిరన్దని పుత్తెఞ్చెను. దూతలు మిక్కిలి ఉత్సాహమున శ్రేష్ఠియొక్క గృహమునకు బయలుదేరిరి.

ఆసమయమునన్దు లీలావతి కుమార్తెతో కలిసి సత్యనారాయణ వ్రతమును చేయుచున్దెను. దూతలు తమ ఏలికసానులను గాఞ్చి *"అమ్మా! యజమాని అల్లుడుగారు సురక్షితముగా తిరిగి వచ్చినారు నావలు రేవునన్దు లఙ్గర్లు వేయిఞ్చినారు. తమను రమ్మనమని సెలవిచ్చినారు"* అని నివేదిఞ్చిరి. ఏ శుభవర్తమానమునకై పూజ చేయుచున్దిరో ఆ సత్యదేవుని మహిమచే పతియు,

అల్లుడు తిరిగి వచ్చిరని సన్తోషముతో లీలావతి తాను తీర్థప్రసాదములు గ్రహిఞ్చి కళావతితో *"అమ్మాయీ! మీ నాన్న గారు నీ పెనిమిటి క్షేమముగ తిరిగి వచ్చినారు. రేవునన్దు వారిని కలియుటకు వెళ్ళుచున్నాను నీవును పూజ ముగిఞ్చుకుని రావలసినవని"* చెప్పి బయలుదేరెను. కళావతి సన్తోషముతో మమత, ఆత్రము పట్టలేక, వ్రతసమాప్తి కాకున్డగనే లేచి భర్త సన్దర్శమునకై యుత్తర క్షణమున తల్లితో బయలుదేరెను. తీర్థప్రసాదములు విడిచి పెట్టిన దోషప్రభావము వలన కళావతికి తన పెనిమిటియున్న నావ కనబడకున్డెను. అన్తేగాక, అటనున్న వారికిని అల్లుడుగాని, అతడున్డు నావగాని కనపడకపోయెను. కళావతి దుఃఖమునకు మేరలేకున్డెను. ఆమె తల్లిని కపుగలిఞ్చుకుని పసిపిల్లవలె రోదిఞ్చెను. ఈ సఙ్ఘటనకు అచటి వారెల్లరును దుఃఖముతోబాటమితాశ్చర్యము నన్దిరి. ఇన్తలో ఒక సన్యాసి అచ్చటి వారిని గాఞ్చి, *"ఓయీ! ఈ బిడ్డ ఏదో పూజచేసి తీర్థప్రసాదములు స్వీకరిమ్పక మధ్యలో వచ్చుట జరిగియున్డును. తత్ప్రభావము వలననే ఈమెకిట్టి మహాదుఃఖము కలిగినది. కాన ఈమె వెన్టనే తీర్థప్రసాదములు గ్రహిఞ్చిన సర్వము చక్కపడునని"* తెలిపి జనసమూహము నన్దేరికిని కాన రాకున్డ వెడలిపోయెను. సాధువీమాటలను విని భార్యవలన సర్వము విచారిఞ్చి కుమార్తెను తీర్థప్రసాదములు తీసుకునిరా అని యిన్టికి పమ్పెను. ఆమె గృహమునకు సత్వరమేగి భక్తితో తీర్థప్రసాదములు స్వీకరిఞ్చి రేవునకు వచ్చెను. వచ్చి, తన భర్త చిరునవ్వులు చిన్దిఞ్చుచూ నావపై నిలబడియున్ట గాఞ్చి మిక్కిలి సన్తోషిఞ్చెను. అటుపైని అన్దరు సన్తోషముగ ఇల్లు చేరిరి. అదిమొదలు సాధువు కల్పోక్తముగ ప్రతిమాసమునన్దు ఏకాదశీ, పూర్ణిమలన్దు సత్యనారాయణ వ్రతము తన విభవమునకు తగినట్లు చేయుచు ఇహలోక సౌఖ్యములనుభవిఞ్చి, అన్త్యమున సత్యదేవుని దివ్యధామముఁజేరెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్

చతుర్థోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - పఞ్చమోఽధ్యాయము

శౌనకాది మహామునులారా!ఇన్తదనుక శ్రీమన్నారాయణుడు నారదునకు యుపదేశిఞ్చిన సత్యనారాయణ వ్రతవిధానము చేసినవారు పొన్దిన సద్యఃఫలితములు తదువరి అసత్య వచనము వలన కష్టనష్టములు తీర్థప్రసాదాదికము గ్రహిమ్పక పోవుటవలన ఇడుమలను గూర్చిన ఉపాఖ్యానములను వివరిఞ్చితిని. ఇఙ్క అత్యన్త ముఖ్యమగు విషయమొక్కటి మాత్రము చెప్పుదును. ఆది సత్యదేవుని ప్రసాదమును అహఙ్కరిఞ్చి తిరస్కరిఞ్చి నన్దు వలనకలుగు దుష్ఫలితము, ఇఙ్కను పెక్కువృత్తాన్తములు గలవు. కాని ప్రసాదము అహఙ్కరిఞ్చి తిరస్కరిఞ్చి ఇడుమలకు గురియైన తుఙ్గధ్వజ మహారాజు వృత్తాన్తము సావధానచిత్తులై వినుడు.

పూర్వము తుఙ్గధ్వజుడను రాజు ప్రజలను కన్నబిడ్డలవలె పాలిఞ్చుచున్డెను. ఆయన ధర్మప్రభువు. ఏక పత్నీవ్రతుడు. అనుకూలవతియగు భార్యయన్దు సత్సన్తానము పొన్ది ధర్మము నాల్గుపాదములు నడచునట్లు పాలిఞ్చుచున్డెను. ఒకనాడు సమ్ప్రదాయ సిద్ధముగ అమ్మహారాజు వేటనిమిత్తమై ఆరణ్యమున కరిగెను. అవ్వనమునన్దు సపరివారముగా విడిసి పెక్కుఘాతుక మృగములను కడతేర్చెను. ఒకానొక ఘాతుక మృగమును సమ్హరిఞ్చుటకై దాని వెనువెన్ట పరువెత్తి పరివారమునున్డి వీడి ఏట్టకేలకు ఆమృగమును కూలనేసెను. మిక్కిలిడస్సియున్నకతన ఒకవృక్షచ్ఛాయను విశ్రాన్తి గైకొనుచున్డెను. ఆచ్చటి కనతి దూరమున కొన్దరు గోపబాలురు తమ తమ గృహముల నున్డి సమ్భారములను గొని తెచ్చి భక్తితాత్పర్యములతో శ్రీసత్యనారాయణ పూజచేసి ప్రసాదము నివేదనము గావిఞ్చి అకస్మాత్తుగ తమ ఏలికయగు తుఙ్గధ్వజ మహారాజు సమీప వృక్షచ్ఛాయను విశ్రమిఞ్చుట గాఞ్చి భక్తితో ప్రసాదమును ఒక దొన్నె యన్దు గ్రహిఞ్చి వినమ్రులై మహారాజు ముున్దుపెట్టి ఆరగిమ్పుడని కోరిరి. మహారాజు గోపబాలకులు పెట్టిన ప్రసాదమును గాఞ్చి అహఙ్కరిఞ్చి వీరు పెట్టిన పదార్థము నేను భుజిఞ్చుటయా– నేనెక్కడ వీరెక్కడ అనుభావముకో ఆప్రసాదము తృణీకరిఞ్చి

నగరునకు వాజినెక్కి వెడలిపోయెను. ప్రసాద తృణీకరణము శ్రేయస్కరము కాదని తెలియజేయువాడై సత్యదేవుడు రాజకకు జ్ఞానోదయము కలిగిఞ్చుటకై మాయచే రాచనగరి యన్దు శతృవుల దాడిని సృష్టిఞ్చెను . రాజు నగరము సమీపిఞ్చుచున్డ దూరమునున్డి కొన్దరు భటులు రాజుఁగాఞ్చి పేరెలుఙ్గుతో మహారాజా! శతృరాజులు ఆకస్మికముగ దాడి జరిపి కటుమ్బము వారన్దరిని చెరపట్టిరి. ము్న్దేమి జరుగునో చెప్పజాలమని మిగుల దుఃఖిఞ్చిరి. సమీపముననున్న పురోహితునిగాఞ్చి మహారాజు *"స్వామీ నేనెవరికి ఎట్టియపచారముచేసి ఎరుగను నేడిట్టి వ్యథ కలుగుటకేమి కారణమేమో చెప్పవే"* యని దీనుడై ప్రార్థిమ్ప పురోహితుడు *"రాజా! నీవు ఎవ్వరికి ఎట్టి అవకారము చేసి యన్డని మాట నిజమేయగుగాక, కాని తెలిసియో తెలియకయో ఎన్నడైనను దైవాపచారము జరిగెనేని అద్దానినిగూర్చి యోచిమ్పుముయని వాక్రుచ్చెను."* క్షణకాల మాలోచిఞ్చి వెన్టనే రాజు గుఱ్ఱమును వెనుకకు త్రిప్పి వనమన్దు మున్దు గోపబాలకులు పూజ చేసిన ప్రదేశమునకు వెళ్ళెను. పురోహిత రూపముననున్న సత్యదేవుడు తిరోహితుడయ్యెను.

రాజుయొక్క భాగ్యవశమున గోపబాలురు అచ్చటనే ఆడు కొనుచున్డిరి. రాజు వారిని సమీపిఞ్చి *"ఓ బాలులారా! మీరు చేసిన పూజ ఏమి"* యని ప్రశ్నిమ్పవారు సత్యదేవుని పూజయని చెప్పిరి. అన్త రాజు సత్యదేవునియొక్క మహిమాతిశయములనుభవిఞ్చుట చేసి ఆబాలుర సహాయమున తాను సత్యదేవుని పూజిఞ్చి, వారితో సమానముగ ప్రసాదభక్షణము గావిఞ్చి రాత్రియన్దు సత్యదేవుని ధ్యానిఞ్చి మరుసటిరోజు ఉదయమున తిరిగి నగరాభిముఖుడె బయలు దేరుచున్డ మన్త్రిసామన్త పురోహితులు రాజు కెదురు వచ్చి అఞ్జలులు ఘటిఞ్చి *"ప్రభూ! ఎవ్వరో ఒక ముసుగువీరుడు రాత్రి నగరియన్దు ప్రవేశిఞ్చి శతృసైన్యముల చీల్చిచెన్డాడి, శాన్తి భద్రతలునెలకొల్పి, మనసత్కారములను సైతము సరకుగొనక - ఎన్దేని బోయెను. ఇఁక తాము నగర ప్రవేశము చేయవలసినదని"* మనవి చేసికొనిరి. రాజు దిగ్భ్రమ చెన్ది ఇదన్తయు సత్యదేవుని ప్రసాదము తృణీకరిఞ్చుట

వలన ఫలితముగానెరిఙ్గి, మనసా సత్యదేవునిధ్యానిఞ్చి పరివారసమేతుడై నగరికరిగెను. తదాది ఈ వ్రతమును కల్పోక్తముగ తనవిభవానుసారము అచరిఞ్చుచు తనరాజ్య మన్దెల్లరిచేత యాచరిమ్పచేసి, ఇహసౌఖ్యములనుభవిఞ్చి అన్త్యమున వైకుణ్ఠవాసము పొన్దెను.

మహామునులారా! ఈ వ్రతము అన్ని వ్రతముల యన్దు మిక్కిలి శ్రేష్ఠమయినది. ఇద్దాని నాచరిఞ్చుటకు వర్ణవ్యవస్థతో పని లేదు ఏవర్ణము వారైనను ఆబాలగోపాలము ఎప్పుడు వీలు కలిగిన అప్పుడు చేయవచ్చును. ఈ వ్రతమాచరిఞ్చినవారి కామ్యములన్ని యుతీరును. దరిద్రులు చేసిన ధనము కలుగును. సన్తానహీనులు చేసిన సత్సన్తానము బడయుదురు. మోక్షము కోరినవాకి మోక్షము కలుగును భయస్థులు చేసిన ధైర్యవన్తు లగుదురు. సర్వసమ్పత్కరమగు ఈ వ్రతరాజము ముఖ్యముగ కలియుగమునన్దు విశేషఫలము నిచ్చును. ఈ వ్రతాధిష్ఠానదైవతమును కొన్దరు ఈశ్వరుడనియు, కొన్దరు పరమేశ్వముడనియు, మరికొన్దదురు సత్యదేవుడనియు, ఇఙ్కొన్దరు సత్యనారాయణు డనియు పిలుతురు. ఎవ్వరేవిధమున పిలిచిన సత్యదేవుడు సన్తోషమున పలుకు దైవమగుట తథ్యము. ఈ వ్రతము చేసిన, చూసిన కథాశ్రవణానన్తరము తీర్థప్రసాదములు స్వీకరిఞ్చిన జీవన్ముక్తులగుదురు.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్ పఞ్చమోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)



శ్రీసత్యనారాయణ వ్రత కథ - ప్రథమాధ్యాయము

శ్లో॥ నారాయణమ్ నమస్కృత్య సరఞ్చైననరోత్తమమ్।
దేవీమ్ సరస్వతీఞ్చైవ తతోజయముదీరయేత్ ॥౧॥

తా॥ నారాయణునికిని, మనుష్యశ్రేష్ఠుఁడగు నరునికిని, పర దేవతయగు సరస్వతీ దేవికిని, ముందు నమస్కరిఞ్చి అనన్తరము జయమును పఠిఞ్చవలెను.

శ్లో॥ అజ్ఞానతిమిరాన్ధస్య జ్ఞానాఞ్జనశలాకయా।
చక్షురున్మీలితమ్ యేన తస్మై శ్రీగుర వేనమః ॥౨॥

తా॥ జ్ఞానము లేకపోవడమనే చీకటిచేత మూయఁబడియున్న వానియొక్క కన్నును జ్ఞానమనెడి కాటుక శలాక చేత తెరువఁబడు నట్లు చేసెడి సద్గురువునకు నేను నమస్కరిఞ్చెదను.

హరిః ఓమ్ ॥ శ్లో॥ ఏకదానైమిశారణ్యే ఋషయశ్శౌన కాదయః।
పప్రచ్ఛురానతంసర్వే సూతమ్పౌరాణికంఖలు ॥3॥

తా॥ ఒకానొక కాలమన్దు నైమిశమనుఅరణ్యమ్మున శౌనకాది మహామునులన్దఱు నమస్కరిఞ్చి సూతుని నొకానొక ప్రశ్న నడిగిరి.

ఋషయః ॥ శ్లో॥ కలౌపాపాత్మనామ్సూత రోగపీడాదినాశకమ్।
వాఞ్ఛాఫలప్రదమ్నో ఽద్య బ్రూహివ్రమనుత్తమమ్ ॥౪॥

తా॥ ఓసూతుఁడా! సమస్తరోగాదిపీడలను నశిమ్పజేయునట్టియును, గోరికలను సిద్ధిమ్పజేయునట్టియును, శ్రేష్ఠమైన వ్రతమును మాకొఱకు చెప్పుమని శౌనకాదిమహామునులు సూతునడిగిరి.

ఋషయః శ్లో॥ అథవాతపసా కేన వాఞ్ఛితమ్‌లభ తేజనః।

రోగఘ్నేనచతిష్యేఽస్మి న్బ్రూతసూతదయానిధే॥౫॥

తా॥ ఓయి దయాసముద్రుఁడయిన సూతుఁడా! ఈకలియుగ మన్దు రోగమును బోగొట్టు నేతపస్సుచేత జనుఁడు కోరికను బొన్దునో దానిని గూడ వివరిఞ్చి చెప్పుమని ప్రార్థిఞ్చిరి,

సూతః ॥ శ్లో॥ నారదేనై వసమ్పృష్టో భగవాన్కమలాపతిః।

సురర్ష యేయథైవాహ తచ్ఛృణుధ్వమ్‌సమాహితాః॥౬॥

తా॥ ఓమునులారా! నాతో మీరుచెప్పిన సఙ్గతినే పూర్వము నారదమహాముని శ్రీవిష్ణుమూర్తినడిగెను. ఆవిష్ణుమూర్తి యా నారదునితో యేవిధముగా చెప్పెనో దానినిఁ మీకుఁ జెప్పుచున్నాను. స్థిరచిత్తులయి వినుఁడు.

శ్లో॥ ఏకదానారదోయోగీ పరానుగ్రహకాఙ్క్షయా।

పర్యటన్వివిధాన్లోకా న్మర్త్యలోకముపాగతః॥౭॥

తా॥ ఒక సమయమ్బున యోగవన్తుడయిన నారదమహాముని పరులను తరిమ్పజేయుటయను కోరిక చేత పదునాలుగు లోకములను దిఋగుచు భూలోకమునకు వచ్చెను,

శ్లో॥ తతోదృష్ట్వాజనాన్సర్వాన్ నానాక్లేశసమన్వితాన్।

నానా యోనిసముత్పన్నా న్క్లిశ్యమానాన్ స్వకర్మభిః।

కేనోపాయేనచై తేషా మ్ దుఃఖనాశోభవిష్యతి।

ఇతిసఞ్చిన్త్యమనసా విష్ణులోకఙ్గత స్తదా॥౮॥

తా॥ పిమ్మట నారదముని భూలోకమన్దు బహుకష్టముతో కూడి బహుజన్మము లెత్తుచు పూర్వకర్మానుభవములచేత క్లేశపడునట్టి జనులనుజూచి యీ

జనులన్దఱు తమ తమ పూర్వదుష్కృతకర్మలచే బాధిమ్పబడుచున్నారని దెలిసికొని వ్రతతపస్సులలో యేయుపాయము చేత దుఃఖముపోవునని మనస్సుచే నాలోచిఞ్చి యప్పుడే విష్ణులోకమునుగూర్చి నారదమహాముని వెళ్ళినవాఁడాయెను,

శ్లో॥ తత్రనారాయణమ్ దేవమ్ శుక్ల వర్ణఞ్చతుర్భుజమ్।
శఙ్ఖచక్రగదాపద్మ వనమాలా విభూషితమ్।
దృష్ట్వాతమ్ దేవదేవేశమ్ స్తోతుంసముపచక్రమే ॥౯॥

తా॥ ఆవిష్ణులోకమన్దు తెల్లని దేహకాన్తి గలిగినటువన్టిన్ని, నాలుగు భుజములు గలిగినటువన్టిన్ని, శఙ్ఖచక్రగదాపద్మ వనమాలాద్యలఙ్కారములు గలిగిన యా విష్ణుదేవునిఁజూచి నారదమహాముని స్తోత్రము జేయ నారమ్భిచెను.

నారదః ॥ శ్లో॥ నమోవాఙ్మనసాఽతీత రూపాయామితశక్తయే।
ఆదిమధ్యాన్తహీనాయ నిర్గుణాయగుణాత్మనే।
సర్వేషామాదిభూతాయ భక్తానామాతిన్నాశినే ॥౧౦॥

తా॥ హక్కులచేఁ జెప్పనలవిఁగాక మనస్సున నూహిమ్పశక్యముగాని ప్రపఞ్చాతీతమయిన దివ్యరూపము కలిగినటువన్టిన్ని, విశేష సామర్థ్యము కలిగినటువన్టిన్ని, పుట్టడము, వృద్ధిపొన్దడము మొదలగునని శూన్యమయినటువన్టిన్ని, సమస్త జన్తువులకు మొదటివాడవైనటువన్టిన్ని, మిమ్ము సేవిఞ్చువారలకు కష్టముల దొలగిఞ్చువాడవైనటువన్టిన్ని, తెలిసికొన్నవారలకు సగుణ స్వరూపుఁడవయిన ఓయీ మహానుభావా! మీ కొఱకు నమస్కారము చేసెదను.

శ్లో ॥ శ్రుత్వాస్తోత్రన్తతోవిష్ణు ర్నారదమ్ప్రత్యభాషత ॥౧౦॥

తా॥ నారదమహాముని యొక్క స్తోత్రమును శ్రీ మహావిష్ణువు వీని యిట్లనియె.

శ్రీ భగవానువాచ ॥ శ్లో ॥ కిమర్థమాగతోఽసిత్వమ్ కిన్తేమనసివర్తతే।
కథయస్వమహాభాగ తత్సర్వఙ్కథయామి తే ॥౧౧॥

తా॥ ఓనారదా! ఎన్దునిమిత్త మిచ్చటికి వచ్చితివి? నీమనస్సు నన్దున్దు తమ్పేమి? ఓ పుణ్యవన్తుడా! నిర్భయముగ జెప్పుము. నీయిష్టమును నెఱవేర్చెదనని భగవన్తుడానితీయగా నారదుడు పలుకుచున్నాడు.

నారదః ॥ శ్లో ॥ మర్త్యలోకేజనాస్సర్వే నానాక్లేశసమన్వితాః।
నానాయోనిసముత్పన్నాః పచ్యన్తేపాపకర్మభిః ॥౧౨॥

తా॥ ఓయి! విష్ణుమూర్తీ! భూలోకజనులు అనేక జన్మలు గలవారై మిక్కిలి కష్టపడుచు వారి వారి పూర్వ దుష్కర్మలచే బాధపడుచున్నారు.

శ్లో ॥ తత్కథంశమయేన్నాథ లఘూపాయేనతద్వద।
శ్రోతుమిచ్ఛామితత్సర్వమ్ కృపాస్తి యది తేమయి ॥౧౩॥

తా॥ ఓయిప్రభూ! లఘూపాయముచే యేమనుష్యుఁడు సంసార కష్టమును బోగొట్టుకొనునో ఆ యుపాయమును నాయన్దు దయయున్నయెడల జెప్పవలయును.

శ్రీ భగవానువాచ ॥ శ్లో ॥ సాధుపృష్టన్త్వయావత్స లోకానుగ్రహకాఙ్క్షయా।
యత్కృత్వాముచ్యతేమోహాత్త చ్ఛృణుష్వవదామితే ॥౧౪॥

తా॥ ఓ బాలుఁడా! లోకానుగ్రహమును కోరుటచే నీప్రశ్న మిక్కిలి భాగుగనున్నది. కనుక దేనివలన జనుఁడు సంసారమునున్డి విడువఁబడునో దానిని జెప్పెదను వినుము.

శ్లో॥ ప్రమస్తి మహాపుణ్యమ్ స్వర్గమర్త్యేషు దుర్లభమ్।
తపస్నేహాన్మయావత్స ప్రకాశఙ్క్రియతేఽధునా॥౧౫॥

తా॥ స్వర్గాద్యూర్థ్వ సప్తలోకములయన్దును, మర్త్యాద్యథసప్తలోకములయన్దును, పొన్ద శక్యముగాని మహాపుణ్య ప్రదమ్బయిన యొక వ్రతము కలదు. నీయన్దున్డు ప్రేమవలన నాచే నిప్పుడు ప్రకటన జేయమడును.

శ్లో॥ సత్యనారాయణస్యేదమ్ వ్రతంసమ్యగ్విధానతః।
కృత్వాసద్యస్సుఖమ్భుక్త్వా చాముష్మిన్మోక్షమాప్నుయాత్॥౧౬॥

తా॥ ఇప్పుడు చెప్పఁబడు సత్యనారాయణ స్వామియొక్క వ్రతమును యథా విధిగా నెఱవేర్చి రేని సమస్తమైన సుఖమ్బుల నను భవిఞ్చి యన్తమ్బున మోక్షము నొన్దుదురు.

శ్లో॥ తచ్ఛ్రుత్వాభగవద్వాక్యమ్ నారదోమునిరబ్రవీత్॥౧౭॥

తా॥ విష్ణుమూర్తి యానతిచ్చిన వాక్యమునువిని నారదమహాముని తిఱిగి యడిగెను.

నారదః ॥ శ్లో॥ కిమ్ఫలమ్ కిమ్విధానఞ్చ కృతఙ్కేనై వతద్వ్రతమ్ ।
తత్సర్వమ్విస్తరాద్బ్రూహి కథమ్ కార్యమ్హితద్వ్రతమ్ ॥౧౮॥

తా॥ ఆవ్రతముయొక్క ఫలమును, చేయువిధిని, ఆవ్రతము యెవరిచే నాచరిమ్పబడినదియు, నెప్పుడు జఱుపదగినదియును యీ మొదలగు సఙ్గతులన్నియు సవిస్తరముగ నాకుఁ జెప్పుమని నారదుఁడు శ్రీ విష్ణుమూర్తిని యడిగెను.

శ్రీ భగవానువాచ ॥ శ్లో॥ దుఃఖశోకాదిశమనమ్ ధనధాన్యవివర్ధనమ్।
సౌభాగ్యసన్తతికరమ్ సర్వత్ర విజయప్రదమ్॥౧౯॥

తా॥ ఈవ్రతమును స్వేచ్ఛాపరేచ్ఛా ప్రారబ్ధమువలన కలుగు దుఃఖ శోకములను నశిమ్పజేయునదియును, ధనధాన్యములను వృద్ధి పొన్దిఞ్చునదియును, అనుకూల దామ్పత్యమ్బును పుత్రపౌత్రాది సన్తతినిగలుగ జేయునదియును సర్వత్ర జయమునుగలుగ జేయునదియును.

కిఞ్చ॥ శ్లో॥ మాఘేవామాధవేమాసి కార్తికే వాశుభేదినే।

సఙ్గ్రామారమ్భ వేళాయామ్ యథా క్లేశస్యసమ్భవః।

"దారిద్య్రశమనార్థఞ్చ వ్రతఙ్కార్యమ్వ రేప్సుభిః॥౨౦॥

తా॥ మాఘమాస మన్దయినను, వైశాఖమాసమన్దయినా, లేక కార్తీకమాస మన్దయినా పఞ్చాఙ్గ శుద్ధిగల శుభదినమ్బున నీవ్రతము జరుపఁదగినది, యుద్ధమునకు వెళ్లుసమయమ్బున నీవ్రతమును జేసి రేని జయమునే బొన్దుదురు. మనఃక్లేశము గలుగు సమయమ్బున నీవ్రతమును జేసి రేని మనః క్లేశములు శాన్తి ఞ్చును. దారిద్య్రముయొక్క నాశనము కొఱకు నీసత్యవ్రతము తప్పక చేయవలెను.

శ్లో॥ మాసేమాసేచకర్తవ్యమ్ వర్షేవర్షేఽథవాపునః।

కర్తవ్యతాఽస్తిహేవిప్ర యథావిభవసారతః॥౨౧॥

తా॥ ఓనారదా! యీవ్రతము ప్రతి మాసమన్దు ప్రతి సమ్వత్సరమన్దు చేయఁదగినది, శక్తికొలదిని యీ వ్రతమును తప్పక చేయవలయును.

శ్లో॥ ఏకాదశ్యామ్పూర్ణిమాయామ్ రవిసఙ్క్రమణేఽపివా।

వ్రతఙ్కార్యమ్మునిశ్రేష్ఠ సత్యనారాయణస్యహి॥౨౨॥

తా॥ ఓనారదా! ఆప్రకారము ప్రతి మాసమన్దు ప్రతి సమ్వత్సరమన్దు చేయునప్పుడు ఏకాదశియన్దుగాని, పూర్ణిమయన్దుగాని, సూర్యసఙ్క్రమణ దినమన్దుగాని యీవ్రతము చేయవలయును.

శ్లో॥ ప్రాతరుత్థాయనియతో దన్తధావనపూర్వకమ్।
నిత్యకర్మవిధాయాదా వేవమ్సఙ్కల్పయేన్నరః ॥౨౩॥

తా॥ ఈవ్రతమును జరుపునప్పుడు ఆదినమ్మున ప్రాతఃకాల మన్దు లేచి నియమముగలవాఁడై దన్తధాననాది స్నానానన్తర నిత్యకృత్యముల నిర్వతిఞ్చుకొని మనుష్యుఁడు యీచెప్పబోవు ప్రకార ము సఙ్కల్పమును జేయవలయును.

శ్లో॥ భగవన్దేవ దేవేశ సత్యనారాయణవ్రతమ్।
త్వత్ప్రియార్థఙ్కరిష్యామి ప్రసీదకమలాపతే ॥౨౪॥

తా॥ ఓస్వామీ! లక్ష్మీభార్యగా గలవాఁడా! దేవతలకు దేవుడవయిన యోప్రభువా! మీకొఱకుసత్యవ్రతమును నేను చేసెదను. అనుజ్ఞదయచేయుఁడని ప్రార్థిఞ్చిన పిమ్మట సఙ్కల్పము చేయవలయును,

శ్లో॥ ఏవమ్సఙ్కల్ప్యమధ్యాహ్నే కృత్వామాధ్యాహ్నికీః క్రియాః।
సాయఙ్కాలేపునస్నాత్వా యెజేదేవమ్నిశాముఖే ॥౨౫॥

తా॥ ఈప్రకారము సఙ్కల్పముచేసి మధ్యాహ్న కాలమన్దు మధ్యాహ్నకృత్యములు తీర్చుకొని సాయఙ్కాలమన్దు తిరుగ స్నానాదికృత్యమును తీర్చుకొని రాత్రి ప్రారమ్భ కాలమన్దు సత్యదేవుని పూజిఞ్చవలయును.

శ్లో॥ పూజాగృహమ్ సమాసాద్య నానాలఙ్కారశోభితమ్।
పూజాస్థానవిశుద్ధ్యర్థమ్ గోమయేన విలేపయేత్ ॥౨౬॥

తా॥ ఆప్రకారము సాయఙ్కాల కృత్యములు దీర్చుకొని అనేకాలఙ్కారములుగల పూజామన్దిరమ్మున బ్రవేశిఞ్చి అచ్చట స్థలశుద్ధి కొఱకు గోమయముచేత చక్కఁగా నలుకవలయును.

శ్లో॥ తతఃపఞ్చవిధైశ్చూర్ణైః రఙ్గవల్లీమ్ప్రకల్పయేత్।
తస్యోపరిన్యసేద్వస్త్రమ్ సదశమ్నూతనన్దృఢమ్ ॥౨౭॥

తా॥ గోమయముచేత చక్కఁగా అలికిన తర్వాత అయిదు రఙ్గులుగల ముగ్గులచేత నలఙ్కరిఞ్చి అన్దుమీద శ్రేష్టమ్బగు నఞ్చుగల నూతనవస్త్రమును బఱచవలయును.

శ్లో॥ తణ్డులన్తత్రవిన్యస్య తన్మధ్యేకలశమ్న్యసేత్।
రాజమ్వాఽథతామ్రమ్వా చారకూటేననిర్మితమ్ ॥౨౮॥

తా॥ ఆనస్త్రముపైని బియ్యముపోసి అన్దుపైని వెన్డిదైనా, రాగిదైనా, ఇత్తడిదైనా కలశముఞ్చవలెను.

శ్లో॥ ద్రవ్యాభావేమార్తికమ్వా విత్తశాఠ్యమ్నకారయేత్।
తస్యోపరిన్యసేద్వస్త్రమ్ సదశమ్నూతనన్దృఢమ్ ॥౨౯॥

తా॥ ద్రవ్యము లేనియెడల మట్టి పాత్రనైనానుఞ్చవలెను. ద్రవ్యలోపము మాత్రము చేయగూడదు. ఆకలశముపైన తిరుగఞ్చుగల గట్టి నూతనవస్త్రము నుఞ్చవలయును.

శ్లో॥ తస్యోపరిన్యసేద్దేవమ్ సత్యనారాయణమ్ప్రభుమ్।
కర్షమాత్ర సువర్ణేన తదర్ధార్థేనవాపునః।
ప్రతిమాఙ్కారయేద్విప్ర సత్యదేవస్యసత్ప్రతేః।
పఞ్చామృతేన సుస్నాతమ్ మణ్టపోపరివిన్యసేత్ ॥౩౦॥

తా॥ ఈ దేవునియొక్క ప్రతిమను ఎనుబది గురిగిజ్జలయెత్తు గాని, అన్దు సగముగాని, లేక, అన్దుసగముగాని, బఙ్గారముతో శక్తికొలదిని చేయిఞ్చవలెను. పిమ్మట అప్రతిమనుదెచ్చి చక్కగా పఞ్చామృత స్నానము చేయిఞ్చి మణ్టపమన్దుఞ్చవలెను.

శ్లో॥ విఘ్నేశఃపద్మజావిష్ణుర్మహాదేవశ్చ పార్వతీ।
ఆదిత్యాదిగ్రహాస్సర్వే శక్రాద్యష్టదిగీశ్వరాః।
అత్రాఙ్గదేవతాఃప్రోక్తాః తస్మాదగ్రే ప్రపూజయేత్ ॥౩౧॥

తా॥ ముఙ్దుగా విఘ్నేశ్వరుడు, లక్ష్మీ దేవి, విష్ణువు, శివున్డు, పార్వతీ దేవి, సూర్యుడు మొదలైన నవగ్రహములును, ఇన్ద్రుడు మొదలగు అష్టదిక్పాలకులు నీవ్రతమునకు ముఖ్య దేవతలుగా జెప్పబడిరి, కనుక వారిని ముఙ్దుగా పూజిఞ్చవలెను.

శ్లో॥ అగ్రతఃకలశే దేవమ్ వరుణమ్పృథగర్చయేత్ ॥౩౨॥

తా॥ ముఙ్దుగా కలశమన్దు వరుణ దేవుని దిక్పాలకులలోనున్డు వరుణ దేవునికన్టె నేరుగా బూజిమ్పవలెను.

శ్లో॥ గణేశప్రభృతీన్పఞ్చ కలశస్యోత్తరేన్యసేత్।
త త్తన్మన్త్రైః ప్రాక్సమాప్త్యా పూజనీయాః ప్రయత్నతః ॥౩౩॥

తా॥ ఈ చెప్పబడిన అజ్ఞ దేవతలలో ముద్దు జెప్పబడిన ఐదుగురిని కలశమునకు ఉత్తరభాగమ్మున తూర్పుసమాప్తిగా వారి వారి మన్త్రములచే పూజిఞ్చవలెను.

శ్లో॥ కలశస్యతుపశ్చాద్వై గ్రహాన్సూర్యపురస్సరాః।
ఉదక్సమాప్త్యాసమ్స్థాప్య పూజనీయాః ప్రయత్నతః ॥౩౪॥

తా॥ కలశముయొక్క పశ్చిమభాగమన్దు సూర్యుడు మొదలగు నవగ్రహముల ఉత్తరసమాప్తిగా పూజిఞ్చవలెను.

శ్లో॥ పూర్వాదిదిక్షుచేన్ద్రాదీ న్పూజయేచ్ఛుద్ధమానసః।
తతోనారాయణమ్ దేవమ్ కలశేపూజయేత్సుధీః ॥౩౫॥

తా॥ పిమ్మట దిక్పాలకులను తూర్పు మొదలగు దిక్కులయన్దు స్థాపిఞ్చి స్థిరచిత్తులై పూజిఞ్చవలెను. పిమ్మట శ్రీ సత్యనారాయణ దేవుని కలశమునన్దుఞ్చి షోడశోపచారములచేత మఞ్చి మనస్సుతోగూడుకొని పూజిమ్పవలెను.

శ్లో॥ చాతుర్వర్ణైర్వ్రతఙ్కార్యమ్ స్త్రీభిర్వాపిమునీశ్వరః।
పౌరాణికైర్వైదికైశ్చ మన్త్రైర్బ్రాహ్మణసత్తమః।
కల్పోక్తవిధినా కుర్యాత్సత్యదేవస్యపూజనమ్।
పౌరాణికై రేవమన్త్రైః కుర్యాత్పూజాన్ద్విజేతరః ॥౩౬॥

తా॥ ఓనారదా! నాలుగు వర్ణములవారు స్త్రీలుగూడ నీవ్రతమును జేయవచ్చును. బ్రాహ్మణులు కల్పమన్దు చెప్పినట్టుగ పురాణోక్త వేదోక్త మన్త్రములతో చేయవలయును. ద్విజేతరులుచేయు పక్షమ్మున పురాణోక్తమన్త్రముల చేతనే జరుపనలెను.

శ్లో॥ యస్మిన్కస్మిన్దినేమర్త్యో భక్తిశ్రద్ధాసమన్వితః।
సత్యనారాయణ మ్ దేవమ్ యజేచ్చైవంని శాముఖే ॥౩౭॥

తా॥ మనుష్యుడు యేదినమనైనను భక్తిశ్రద్ధలు గలిగి సాయఙ్కాలమ్మున శ్రీ సత్యనారాయణ దేవుని విధిగా పూజిఞ్చవలెను.

శ్లో॥ బ్రాహ్మణై ర్బాన్ధవైశ్చైవ సహితోధర్మతత్పరః।
నైవేద్యమ్భక్తితోదద్యా త్సపాదమ్భక్ష్యము త్తమమ్ ॥౩౮॥

తా॥ ఈవ్రతమునకు ముఖ్యముగా బ్రాహ్మణులను బన్ధువులను బిలిచి వారితోకూడా కూడుకొని ధర్మబుద్ధిగలిగి యీవ్రతము నాచరిఞ్చవలెను. ఇన్దు నివేదన ద్రవ్యమును భక్తిగనీయవలెను. సపాదమనగా నాల్గవవన్తు మిగిలి యున్డునటులు శేరుమ్పావు అర్థశేరు నవటాకు ఈతీరున నున్డుట శ్రేష్ఠమ్పైనది.

కిఞ్చ॥ శ్లో॥ రమ్భాఫలంఘృతమ్ క్షీరమ్ గోధూమస్యచచూర్ణకమ్।
అభావేశాలిచూర్ణమ్వా శర్కరాఞ్చగుడన్తథా।
సపాదంసర్వభక్ష్యాణి చైకీకృత్యని వేదయేత్ ॥౩౯॥

తా॥ ప్రసాదవస్తువులు, అఱటిపన్డు, నెయ్యి, గోధుమపిన్డి, పఞ్చదార, గోధుమపిన్డి లేనప్పుడు బియ్యపుపిన్డి అయినను అన్దు బెల్లము చేర్చి ప్రసాదముగా నున్డులాగున చక్కగా కల్పి స్వామికి వేదనము చేయవలెను.

శ్లో॥ విప్రేభ్యోదక్షిణాన్దద్యా త్కథాంశ్రుత్వాజనైస్సహ।
తతశ్చబన్ధుభిస్సార్ధమ్ విప్రాన్సప్రీతిభోజయేత్ ॥౪౦॥

తా॥ నివేదనమును జేసినతర్వాత బన్ధుమిత్రజనులతో కూడా కూడుకొని వ్రతకథ వినవలెను. పిదప బ్రాహ్మణులకొఱకు దక్షిణలను యివ్వవలెను. బ్రాహ్మణులతోను బన్ధువులతోనున్ను వ్రత దేవతయన్దు భక్తిగలుగునట్లుగా భుజమ్పచేయవలెను.

శ్లో॥ సపాదమ్భక్షయేద్భక్త్యా నృత్యగీతాదికఞ్చ రేత్।
తతశ్చస్వ గృహఙ్గచ్ఛే త్సత్యనా రాయణమ్ స్మరన్।
ఏవఙ్కృతేమనుష్యాణామ్ వాఞ్ఛాసిద్ధిర్భవేద్ధ్రువమ్।
విశేషతః కలియుగే లఘూపాయోహిభూత లే॥౪౦॥

తా॥ దేవునియొక్క ని వేదనద్రవ్యమును భక్తితో భక్షిమ్పవలెను. నాట్యము మొదలగువానిని జరిపి స్వామినిస్మరిమ్పుచు తనయిన్టిని గూర్చి వెళ్ళవలెను. ఈ వ్రతము యీప్రకారముగా చేసిన యెడల మనుష్యులకు సమస్త కోరికలు నిశ్చియముగా సిద్ధిఇచ్చును. కలియుగమ్మున విశేషముగా భూలోకమన్దున్డు జనులన్దఱికిని యీవ్రతము సులభోపాయము (యీవ్రతము దేవాలయాది పుణ్యస్థలములన్దు జరుపవలెననుట)

ఇతి స్కాన్ద పురాణే, రేవాఖణ్డే సత్యనారాయణ స్వామి వ్రతాయామ్ ప్రథమాధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - ద్వితీయోధ్యాయము

సూతః శ్లో॥ అధాన్యత్సమ్ప్రవక్ష్యామి కృతమ్ యేనపురాద్విజాః।
కశ్చిత్కాశీపురేరమ్యే ఆసీద్విప్రోఽతినిర్ధనః।
క్షుత్తృడ్భ్యామ్ వ్యాకులోభూత్వా నిత్యమ్బభ్రామభూతలే॥౧॥

తా॥ ఓ శౌనకాది మహామునులారా! మఱియొక కథను చెప్పుచున్నాను. పూర్వకాలమన్దు యీవ్రతము యెవ్వరిచేత చేయబడినదో దానిని౹ జెప్పెదను. సున్దరమయిన కాశీపట్టణమన్దు వేదమును జదివిన దరిద్రుడయిన యొక బ్రాహ్మణు౹డు కలదు. ఆయన యాకలి దప్పికలచేత బాధపడుచు నిత్యము భూమియన్దు తిరుగుచున్డెను.

శ్లో॥ దుఃఖతమ్బ్రాహ్మణన్దృష్ట్వా భగవామ్బ్రాహ్మణప్రియః।
వృద్ధబ్రాహ్మణరూపస్తమ్ పప్రచ్ఛద్విజమాదరాత్॥౨॥

తా॥ దుఃఖముగల యీబ్రాహ్మణుని ముసలిబ్రాహ్మణరూపముగల భగవన్తుడు ఆదరణతో జూచి ఒకానొక ప్రశ్న నడిగెను.

వృద్ధబ్రాహ్మణః ॥శ్లో॥ కమర్థమ్భ్రమసేవిప్ర మహీమ్నిత్యమ్ సుదుఃఖితః।
తత్సర్వమ్ శ్రోతుమిచ్ఛామి కథ్యతామ్ ద్విజన సత్తమ॥3॥

తా॥ ఓయీ! బ్రాహ్మణు౹డా నీవెన్దుకు దుఃఖపడుచు భూమిని దిరుగుచున్నావు. ఆ వృత్తాన్తమన్తయును నాకు వినవలెనని కోఱికగలదు గాన నాకు౹ జెప్పివలెనని భగవన్తుడగుగా నా బ్రాహ్మణుడుని అడిగెను.

బ్రాహ్మణః ॥ శ్లో॥ ॥ బ్రాహ్మణోఽతి దరిద్రోహమ్భిక్షార్థమ్వై భ్రమేహీమ్।
ఉపాయంయదిజానాసి కృపయాకథయప్రభో॥౪॥

తా॥ ఓయీ! మహానుభావా! నేను బ్రాహ్మణుఁడను. మిక్కిలి దరిద్రుఁడను. భిక్ష నిమిత్తము భూమిని దిరుగుచున్నాను. నా దారిద్య్రము పోగొట్టు నుపాయము తమకుఁ దెలిసియున్నయెడల దయచేతఁ జెప్పుమని యా బ్రాహ్మణుఁడు భగవన్తుని అడిగెను,

వృద్ధబ్రాహ్మణః ॥శ్లో॥ సత్యనారాయణో విష్ణుర్వాఞ్ఛితార్థ ఫలప్రదః।
తస్యత్వమ్పూజనమ్విప్ర కురుష్వవ్రతముత్తమమ్ ॥౫॥

తా॥ కోరిన కోరికనిచ్చు సత్యనారాయణుఁడను పేరుగల విష్ణుమూర్తి యొక్క పూజను నీవు జేయుము.

శ్లో॥ యత్కృత్వా సర్వదుఃఖేభ్యో ముక్తోభవతీ మానవః ॥౬॥

తా॥ ఈవ్రతమును జేసిన మనుజుఁడు సమస్త దుఃఖములనున్డి విడువఁబడును.

శ్లో॥ విధానఞ్చవ్రతస్యాస్య వి ప్రాయాఽభాష్యయత్నతః।
సత్యనారాయణోవృద్ధ స్తత్రైవాన్తరధీయత ॥౭॥

తా॥ ఆవృద్ధరూపుఁడగు సత్యనారాయణమూర్తి యాబ్రాహ్మణునితో వ్రతవిధిని లెస్సగా చెప్పియచ్చటనే కనబడకపోయెను.

శ్లో॥ తద్వ్రతమ్శ్వః కరిష్యామి యదుక్తమ్బ్రాహ్మణేననై।
ఇతిసఞ్చిన్త్యవిప్రోసౌ రాత్రౌనిద్రామ్నలబ్ధవాా॥౮॥

తా॥ పిమ్మట ఆవృద్ధ బ్రాహ్మణునిచే జెప్పఁబడిన యావ్రతమును చేయుటకు నిశ్చయిఞ్చినవాడై యాబ్రాహ్మణుఁడు ఆరాత్రియన్దు నిద్రనుకూడా పొన్దక యున్డెను.

శ్లో॥ తతఃప్రాతస్సముత్థాయ సత్యనారాయణవ్రతమ్।
కరిష్యఇతిసఙ్కల్ప్య భిక్షార్థమగమద్ద్విజః॥౯॥

తా॥ తెల్లవారిన తఱువాత ఉదయకాలమ్మున లేచిన వాఁడై సత్యనారాయణ వ్రతమును జేయగలనని సఙ్కల్పమును జేసినవాఁడై భిక్షాటన నిమిత్తము బయలు నెడలెను.

శ్లో॥ ఏకస్మిన్ది వసేవిప్రః ప్రచురన్ద్రవ్యమాప్తవాన్।
తేనై వబన్ధుభిస్సార్ధమ్ సత్యస్య వ్రతమాచరేత్॥౧౦॥

తా॥ ఆ బ్రాహ్మణుఁడు యాసత్యవ్రత మహిమచే ఆదినమన్దే విస్తారమయిన ద్రవ్యమును సమ్పాదిఞ్చినవాఁడై యాద్రవ్యము చేతనే సత్యనారాయణ దేవునియొక్క వ్రతమును బన్ధువులతోకూడాకూడు కొనినవాఁడై చేసెను.

శ్లో॥ సర్వదుఃఖవినిర్ముక్త స్సర్వసమ్పత్సమన్వితః।
బభూవసద్విజశ్రేష్ఠో వ్రతస్యాస్యప్రభావతః॥౧౧॥

తా॥ ఆబ్రాహ్మణశ్రేష్ఠుఁడు సత్యవ్రతమహిమచే సమస్తదుఃఖములనున్డి విడువఁబడిన వాఁడై సమస్తసమ్పత్తులుగలవాఁడై యున్డెను,

శ్లో॥ తతః ప్రభృతి కాలఞ్చ మాసిమాసి వ్రతఙ్కృతమ్॥౧౨॥

తా॥ ఆబ్రాహ్మణుఁడు అది మొదలుకొని ప్రతిమాసమన్దు సత్యవ్రతమును చేసిన వాఁడాయెను.

శ్లో॥ ఏవమ్ నారాయణస్యేదమ్ వ్రతఙ్కృత్వాద్విజోత్తమః।
సర్వపాపవినిర్ముక్తో దుర్లభమ్మోక్షమాప్తవాన్॥౧౩॥

తా॥ ఆబ్రాహ్మణ శ్రేష్ఠుఁడు కల్పోక్తవిధిగా యీవ్రతమును జేసి సర్వపాపములనుఱ్చి విముక్తిని బొన్దినవాఁడై పొన్దశక్యముగాని మోక్షమును బొన్దినవాఁడాయెను.

శ్లో॥ వ్రతమస్యయథావిప్రః పృథివ్యామ్ సఙ్కరిష్యతి।
తదైవసర్వదుఃఖఞ్చ మనుజస్యవినశ్యతి॥౧౪॥

తా॥ ఈవ్రతము భూమియన్దు యేమనుష్యుఁడు యెప్పుడు చేయునో అప్పుడే సమస్తదుఃఖములు ఆమనుష్యుని విడిచిపోవును.

శ్లో॥ ఏవమ్ నారాయణేనోక్తమ్ నారదాయమహాత్మనే।
మయాతత్కథితమ్విప్రాః కిమన్యత్కథయామివః॥౧౫॥

తా॥ ఈప్రకారము నారదముని కొఱకు విష్ణుమూర్తి చేత నీవ్రతమహిమయావత్తు జెప్పఁబడెను. దానిని మీకుఁ జెప్పితిని. ఓ శౌనకాదులారా! ఇఙ్కా మీకు దేనిని చెప్పవలెనో అడగన్డి.

ఋషయః॥ శ్లో॥ తస్మాద్వి ప్రాచ్ఛృతమ్ కేన పృథివ్యాఞ్చరితమ్మునే।
తత్సర్వమ్ శ్రోతుమిచ్ఛామ శ్రద్ధాఽస్మాకమ్ప్రజాయతే॥౧౬॥

తా॥ ఓయి సూతమహామునీ! ఆబ్రాహ్మణునివలన విని యీ లోకమన్దు యెవని చేత చేయఁబడినదో దానిని సవిస్తరముగా చెప్ప వలెను, ఆవృత్తాన్తమన్తయు మాకువినవలెనని కోరికగలిగియున్దెను.

ఋషయః॥ శ్లో॥ శృణుధ్వమ్మునయస్సర్వే వ్రతమ్ కేనకృతమ్భువి।
ఏకదాసద్విజవరో యథావిభవవిస్తరైః।
బన్ధుభిస్స్వజనైస్సార్థమ్ వ్రతఙ్కర్తుమ్సముద్యతః॥౧౭॥

తా॥ ఓ మునులారా! ఈవ్రతము ఆ బ్రాహ్మణుని వలన విని యెవని చేత చేయఁబడినదో దానిని జెప్పెదను వినుఁడు, ఆ బ్రాహ్మ ణుఁడు ఒకానొకప్పుడు తన సమ్పత్తుకుఁ దగినట్టుగా! బన్ధువులతోను, స్వజనులతోను, కూడుకొని యీవ్రతమును చేయుటకు ప్రారమ్భిఞ్చెను.

శ్లో॥ ఏతస్మిన్నన్తరేకాలే కాష్ఠక్రేతాసమాగతః।
బహిఃకాష్ఠానిసమ్స్థాప్య విప్రస్యగృహమాయయౌ ॥౧౮॥

తా॥ అ బ్రాహ్మణుఁడు వ్రతము చేయు కాలమన్దు ఒకానొక కట్టెలమ్మువాడు వచ్చి కట్టెలను వెలుపలనుఞ్చి యాబ్రాహ్మణుని యొక్క గృహములోనికి వెళ్ళినవాఁడాయెను.

శ్లో॥ తృష్ణయాపీడితాత్మాచ దృష్ట్వావిప్రఙ్కృతవ్రతమ్।
ప్రణిపత్యద్విజమ్ప్రాహ కిమిదఙ్క్రియ తేత్వయా।
కృతేకిమ్ఫలమాప్నోతి విస్తరాద్వదమేప్రభో॥౧౯॥

తా॥ ఆ కట్టెలమ్మువాడు దాహము గలవాఁడై వ్రతమును చేయుచున్న యాబ్రాహ్మణునిజూచి సమస్కరిఞ్చినవాఁడై యిదియేమి, యీవ్రతమును జేసిన యెడల యేమి ఫలమును బొన్దుదురు, సవిస్తరముగ నాకుఁజెప్పుడని యాబ్రాహ్మణుని యడిగెను .

<u>విప్రః</u>॥ శ్లో॥ సత్యనారాయణస్యేదమ్ వ్రతమ్సర్వేప్సితప్రదమ్।
తస్యప్రపూజనేసర్వమ్ ధనధాన్యాదికమ్మహత్॥౨౦॥

తా॥ ఇది సత్యనారాయణ దేవునియొక్క వ్రతము, ఇది అన్ని కోరికలనిచ్చునది. దీనివలన ధనధాన్యాది గొప్పసమ్పత్తులు కలుగును.

శ్లో॥ తస్మాదేతద్వ్రతంజ్ఞాత్వా కాష్ఠక్రేతాఽతిహర్షితః।
పపౌజలమ్ప్రసాదఞ్చ భుక్త్వాస్వనగరమ్యయౌ ॥౨౧॥

తా॥ కట్టెలమ్ముువాడు ఆ బ్రాహ్మణునివలన యీవ్రత ఫలమును దెలిసికొని సన్తుష్టమనస్సుగలవాఁడై ఉదకము పానము చేసితర్వాత ప్రసాదమును భక్షిఞ్చి తన పట్టణమునుగూర్చి వెళ్లినవాఁడాయెను.

శ్లో॥ సత్యనారాణన్దేవమ్ మానసే నేత్యచిన్తయత్।
కాష్ఠవిక్రయతోగ్రామే ప్రాప్యతేచాద్యయద్ధనమ్।
తేనై వసత్య దేవస్య కరిష్యేవ్రతముత్తమమ్।
ఇతి సఞ్చిత్యమనసా కాష్ఠఙ్క్రత్వాతుమస్తకే ॥౨౨॥

తా॥ ఓ సత్యనారాయణస్వామి! మీపూజను చేయుటకు ఉపక్రమిఞ్చినాను. ఈ కట్టెలమ్ముటవలన నాకు యెన్తద్రవ్యము లభ్య మగునో ఆ ద్రవ్యము చేతనే మీవ్రతమును చేయగలను. అని పలికిన వాఁడై ఆకట్టెలమోపును శిరస్సునన్దుఞ్చుకొనెను.

శ్లో॥ జగామనగరేరమ్యే ధనినామ్యత్రసమ్థితః।
తద్దినే కాష్ఠమూల్యఞ్చ ద్విగుణమ్ప్రాప్తవానసౌ।
తతః ప్రసన్న హృదయస్సుపక్వఙ్కదళీఫలమ్।
శర్కరాఘృతదుగ్ధఞ్చ గోధూమస్యచమూర్ణకమ్।
కృత్వైకత్రసపాదఞ్చ గృహీత్వాస్వగృహమ్యయౌ ॥౨౩ ॥

తా॥ పిమ్మట సున్దరమైన యానగరమన్దు ధనవన్తులున్న వీధికి వెళ్లెను. కట్టెలమ్మువాడా దినమన్దు సత్యదేవుని మహిమ చేత రెట్టిమ్పుధనమును బొన్దినవాడై పిమ్మట నిర్మలమైన మనస్సు గలవాఁడై చక్కగా పన్డిన యఁటి

పన్లును, పఞ్చదారయును, నెయ్యి, పాలు, గోధుమపిన్డియును సమపాళ్లు గలుపనట్లుగా తీసికొని తన యిన్టికిఁ వెళ్లినవాడాయెను.

శ్లో॥ తతోబన్ధూన్సమాహూయ చకారవిధినావ్రతమ్।
తద్వ్రతస్య ప్రభావేన ధనపుత్రాన్వితో భవత్।
ఇహలోకేసుఖమ్భుక్త్వా చాన్తేసత్యపురమ్యయౌ ॥౨౪॥

తా॥ పిమ్మట బన్ధువులను బిలుచుకొని కలోక్తవిధిగా నీవ్రతమును జేసెను. ఈవ్రతమహిమచేతనే ఆ కట్టెలమ్మువాడు ధనముతోను, పుత్రులతోను నిన్డియున్డెను. ఇహలోకమ్మున సమస్త సుఖములుసనుభవిఞ్చి జీవితాన్తమ్మున వైకుణ్ఠమును బొన్దినవాడాయెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్ ద్వితీయోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారాన్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - తృతీయోధ్యాయము

సూతః ॥ శ్లో॥ పునరగేప్రవక్ష్యామి శృణుధ్వమ్మునిసత్తమాః।
పురాచోల్కాముఖోనామ నృపశ్చాసీన్మహీపతిః ॥౧॥

తా॥ ఓ శౌనకాది మహామునులారా! ఇప్పుడు తిరిగి మఱియొక కథను జెప్పుచున్నాను వినుఁడు. పూర్వకాలమన్దు ఉల్కాముఖుఁడను పేరుగల యొక రాజు భూమి కధిపతిగా నున్డెను.

శ్లో॥ జితేన్ద్రియస్సత్యవాదీ గచ్ఛన్దేవాలయమ్ప్రతి।
దినేదినేధనన్దత్వా ద్విజాన్సన్తోషయేత్సుధీః ॥౨॥

తా॥ ఆ రాజు ఇన్ద్రియనిగ్రహముగలవాఁడు. సత్యము పలుకువాఁడు. ప్రతిదినమన్దు దేవాలయమునుగూర్చి వెళ్లువాడు. ప్రతి దినమ్మును బ్రాహ్మణులను సన్తోషపఱచుచు ద్రవ్యదాత యని పిఞ్చుకొని యున్డెను.

వృద్ధబ్రాహ్మణః ॥శ్లో॥ కమర్థమ్భ్రమసేవిప్ర మహీమ్నిత్యమ్ సుదుఃఖితః।
తత్సర్వమ్ శ్రోతుమిచ్ఛామి కథ్యతామ్ ద్విజన సత్తమ॥3॥

తా॥ ఓయీ! బ్రాహ్మణుఁడా నీవెన్దుకు దుఃఖపడుచు భూమిని దిరుగుచున్నావు. ఆ వృత్తాన్తమన్తయును నాకు వినవలెనని కోఱికగలదు గాన నాకుఁ జెప్పివలెనని భగవన్తుడగుగా నా బ్రాహ్మణుడుని అడిగెను.

బ్రాహ్మణః ॥ శ్లో॥ ॥ భార్యాతస్యప్రముగ్ధాచ సరోజవదనాసతీ।
భద్రశీలానదీతీరే సత్యస్యవ్రతమాచరేత్ ॥౪॥

తా॥ ఆ రాజునకు సున్దరమయిన పతివ్రతయగు భార్యకలదు. వారుభయులు భద్రశీలానదీతీరమ్మున సత్యదేవుని వ్రతమును జేసిరి.

శ్లో॥ ఏతస్మిన్నన్తరేతత్ర సాధు రేకస్సమాగతః।
వాణిజ్యార్థంబహుధనై రనేకైఃపరిపూరితామ్॥
నావమ్సన్థ్మాప్యత త్తీరే జగామనృపతిమ్ప్రతి ।
దృష్ట్వాచవ్రతిసమ్భూపమ్ పప్రచ్ఛవినయాన్వితః॥౫॥

తా॥ ఈ వ్రతమును జేయుకాలమన్దు వ్రతకముకొఱకు సాధువను నొక కోమటి బహువిధములయిన ద్రవ్యములతోగూడ వచ్చినవాఁడై ఓడను ఆభద్రశీలానదీతీరమ్మునననుఞ్చి ఆ నదీతీరమన్దు సత్య వ్రతమును జేయుచున్న యారాజునుజూచి వినయముతో నొకప్రశ్న చేసినవాఁడాయెను..

సాధుః॥ శ్లో॥ కిమిదఙ్కురుషేరాజన్ భక్తియుక్తేన చేతసా।
ప్రకాశఙ్కురుతత్సర్వమ్ శ్రోతుమిచ్ఛామిసామ్ప్రతమ్॥౬॥

తా॥ ఓ రాజా! భక్తితోఁజేయు నీవ్రతముఏమి, ఇది సవిస్తరముగా జెప్పుము, వినుటకు నాకాసక్తిగలిగియున్దెనని ప్రశ్న చేసెను.

రాజాః॥ శ్లో॥ పూజనఙ్క్రియతేసాధో విష్ణోరతుల తేజసః।
వ్రతఞ్చస్వజనైస్సార్థమ్ పుత్రాద్యవాప్తికామ్యయా॥౭॥

తా॥ ఓ కోమటీ! నిరుపమాన తేజశ్శాలియగు శ్రీ సత్యనారాయణ వ్రతముయొక్క పూజను జేయుచున్నాను, ఈ వ్రతము నేను స్వజనులతోగూడ కూడుకొని పుత్రాదిప్రాప్తికై చేయుచుంటినని రాజు వతఙ్కునితో జెప్పెను.

శ్లో॥ భూపస్యవచనమ్శ్రుత్వా సాధుఃప్రోవాచసాదరమ్।
మమాపిసన్తతిర్నాస్తి హ్యేతస్మాజ్జాయతేధ్రువమ్॥౮॥

తా॥ ఆవర్తకుఁడు రాజుయొక్క వాక్యమును విని యాదరణ కలుగునట్లుగా నీక్రింది వాక్యమును బలికెను. ఓ రాజా! నాకునుసన్తానము లేదు. ఈ సత్యవ్రతము వలన నిశ్చయముగా సన్తానము కలుగు నని పలికెను.

శ్లో॥ తతోనివృత్యవాణిజ్యా త్సానన్దోగృహమాయయౌ।
భార్యాయైక థితమ్సర్వమ్ వ్రతమ్సన్తతిదాయకమ్॥౯॥

తా॥ అనన్తర మావర్తకుఁడు వర్తకముమాని వేసి యానన్దముతోకూడినవాఁడై తనయిన్టికి వెళ్లి సన్తానమునిచ్చునట్టి యీసత్య వ్రతమును భార్యకుఁ జెప్పినవాఁడాయెను.

శ్లో॥ తదావ్రతఙ్కరిష్యామి యదామేసన్తతిర్భవేత్।
ఇతిలీలావతీమ్ప్రాహ పత్నీమ్సాధుస్సుసత్తమః॥౧౦॥

తా॥ నాకునెప్పుడు సన్తానము కలుగునో యప్పుడే యీసత్య వ్రతమును జేసెదనని సాధువు తన భార్యతోఁ జెప్పెను.

శ్లో॥ ఏకస్మిన్దివసేతస్య భార్యాలీలావతీసతి।
భర్తృయుక్తాఽనన్దచిత్తాఽభవద్ధర్మపరాయణా॥౧౧॥

తా॥ అతని భార్యయయిన లీలావతి ఒకానొక దినమ్మున ధర్మమన్దాసక్తిగలిగి పెనిమిటితోకూడి యానన్దమును బొన్దుచున్డెను (అనఁగా సమ్భోగము చేసిరనుట).

శ్లో॥ గర్భిణీసాఽభవత్తస్య భార్యాతస్య ప్రసాదతః।
దశమేమాసినై తస్యాః కన్యారత్నమజాయత॥౧౨॥

తా॥ ఈ లీలావతి సత్యదేవునియొక్క యనుగ్రహము వలన గర్భము ధరిఇ్చినదాయెను. పదియవ మాసమ్మున యోగ్యతగల కుమార్తె జన్మిఇ్చెను.

శ్లో॥ దినేదినేసావవృధే శుక్ల పక్షే యధాశశీ।
నామ్నాకళావతీచేతి తన్నామకరణఙ్కృతమ్ ॥౧౩॥

తా॥ ఆ చిన్నది పుట్టినది మొదలు శుక్ల పక్ష చన్ద్రునివలెవృద్ధి పొన్దుట చేత ఆచిన్నదానికి కళావతియని నామకరణము చేసిరి.

శ్లో॥ తలీలావతీప్రాహ స్వామినమ్మధురమ్వచః।
నకరోషికిమర్థమ్యై పురాసఙ్కల్పితమ్వ్రతమ్॥౧౪॥

తా॥ అనన్తరము లీలావతియను నతనిభార్య పెనిమిటినిగూర్చి స్వామీ! పూర్వము తమరు సఙ్కల్పిఇ్చిన వ్రతమెన్దునిమిత్తము చేయరని యడిగెను.

<u>**సాధుః**</u>॥ శ్లో॥ వివాహసమయేతస్యాః కరిష్యామితమ్ప్రియే ।
ఇతిభార్యామ్సమాశ్వాస్య జగామనగరమ్ప్రతి ॥౧౫॥

తా॥ ఓప్రియురాలా! పుత్రికయొక్క వివాహకాలమన్దు సత్యవ్రతము చేసెదను, అని యీప్రకారము తన భార్యయయిన లీలావతితో చెప్పినవాఁడై ఆమెను సమాధాన పఱచి పిమ్మట వర్తకము కొఱకు పట్టణమునుగూర్చి వెళ్లినవాఁడాయెను.

శ్లో॥ తతఃకళావతీకన్యా వనృధేపితృ వేశ్మని।
దృష్ట్వాకన్యాన్తతస్సాధుః నగరేసఖభిస్సహ॥
మన్త్రయిత్వాద్రుతమ్ దూతమ్ ప్రేషయామాసధర్మవిత్।
వివాహార్థఞ్చకన్యాయావరమ్ శ్రేష్ఠమ్ విచారయ॥౧౬॥

తా॥ పిమ్మట కళేవతియనుచిన్నది తన్ద్రి యొక్కగృహమన్దు వృద్ధిపొన్దుచున్డెను. కొన్తకాలమునకు స్నేహితురాన్డ్రతో కూడా కూడుకొని యాడుకొనుచున్న తన కుమార్తెనుజూచినవా(డై దెలిసిన ధర్మము యావర్తకు(డు ఆచిన్నదాని వివాహకాలము సమీపిఞ్చినదని దెలిసికొని త్వరితముగా తనదూతను తన కుమార్తెయొక్క వివాహముకొఱకు శ్రేష్ఠు(డయిన వరుని విచారిమ్పుమని ఆజ్ఞయిచ్చిన వా(డాయెను.

శ్లో॥ తేనాజ్ఞప్తశ్చదూతోఽసౌ కాఞ్చనమ్నగరమ్యయౌ।
తస్మాదే కమ్వణిక్పుత్రమ్ సమాదాయాగతో హిసః ॥౧౭॥

తా॥ పిదప ఆభటు(డు వర్తకునిచే ఆజ్ఞనుబొన్దిన వా(డై కాఞ్చనమను పట్టణమునుగూర్చి వెళ్లివ వా(డాయెను. ఆచ్చోటనున్డి ఒక వర్తకునియొక్క పిల్లవానిని తీసికొని యథాస్థానమునకువచ్చిన వాడాయెను.

శ్లో॥ ద్వష్ట్వాతమ్సున్దరమ్బాలమ్ వణిక్పుత్రమ్ గుణాన్వితమ్।
జాతిభిర్బన్ధుభిస్సార్థమ్ పరితుష్టేనచేతసా।
దత్తవాన్సాధుఃపుత్రీన్తామ్ కన్యామ్విధివిధానతః ॥౧౮॥

తా॥ అప్పుడా సాధువు మఞ్చిగుణములుగల సున్దరు(డయిన వణిక్పుత్రుని(జూచి జ్ఞాతులతో బన్ధువులతో గూడి సన్తుష్ట మనస్సు గలవా(డై తన కుమార్తెను శాస్త్రోక్తవిధిగా కన్యాదానము చేసెను.

శ్లో ॥ తతో భాగ్యవశాత్తేన విస్మృతమ్వ్రతముత్తమమ్।
వివాహసమయేతస్యాస్తే నరుష్టోఽభవత్ప్రభుః ॥౧౯॥

తా॥ తర్వాత ఆవర్తకుఁడు ధనాధిక్యముచేత వివాహకాల మన్నున్న సత్యవ్రతమును మఱచుటచేత సత్యనారాయణస్వామి కోపము గలవాఁడాయెను.

శ్లో॥ తతఃకాలేననియతో నిజకర్మవిశారదః।
వాణిజ్యార్థగ్గతశ్శీఘ్రమ్ జామాతృసహితో వణిక్।
రత్నసానుపురేరమ్యే స్థిత్వాసిన్ధుసమీపతః।
వాణిజ్యమకరోత్సాధు ర్జామాత్రాశ్రీమతాసహ ॥౨౦॥

తా॥ కొన్తకాలమునకు పిమ్మట తన కర్మపరిపాకమున శీఘ్రముగా నల్లుని దీసికొని వర్తకము నిమిత్తము బయలువెడలి యతిరమ్యమైన రత్న పానుపుమ్మున సముద్రతీరమన్దు భాగ్యవన్తుడగు నల్లునితో గూడి వర్తకము చేయుచున్డెను.

శ్లో॥ తౌగతౌనగరమ్ రమ్యమ్ చన్ద్రకేతోర్నృపస్యచ।
ఏతస్మిన్నన్తరేకాలే సత్యనారాయణఃప్రభుః।
భ్రష్టప్రతిజ్ఞమాలోక్య శాపన్తస్మైప్రదత్తవాన్ ॥౨౧॥

తా॥ వారిఋవురు చన్ద్రకేతు మహారాజు నగరమునకుఁ బోయిరి, ఆసమయమ్మున సత్యనారాయణమూర్తి భ్రష్టప్రతిజ్ఞగలవానిగా దెలిసికొని యావర్తకాకునికి శాపమ్మిచ్చెను.

శ్లో॥ దారుణఙ్కఠినఞ్చాస్య మహద్దుఃఖమ్భవిష్యతి।
ఏతస్మిన్దివసేరాజ్ఞో ధనమాదాయతస్కరః।
తత్రైవచాగతశ్చౌర్యా ద్వణిగౌయత్రసథ్సితౌ ॥౨౨॥

తా॥ దారుణమయిన కఠినమయిన గొప్పదుఃఖమును బొన్దుమని శపిఞ్చెను. ఈ శాపమ్బిచ్చిన రోజుననే శాపమహిమచేత నొక దొఙ్గవాఁడు ఆ చన్ద్రకేతు మహారాజుయొక్క గృహమన్దు ధనమును దొఙ్గిలిఞ్చి యావర్తకులున్న స్థలమునకే వచ్చినవాడై.

శ్లో॥ తత్పశ్చాద్ధావకాన్ దూతాన్ దృష్ట్వాభీతేనచేతసా।
ధనమ్సన్థ్సాప్యత్రైవ సతుశీఘ్రమలక్షితః ॥౨౩॥

తా॥ అతనియొక్క వెనుక తరుముచున్న భటులనుజూచి భయముకలవాడై ధనమును వర్తకులున్న స్థలమన్దేయుఞ్చి కనఁబడని వాడాయెను.

శ్లో॥ తతో దూతాస్సమాయాతాః యత్రాస్తేసజ్జనోవణిక్।
దృష్ట్వానృపధనన్తత్ర బధ్వానీతౌవణిక్సుతౌ ॥౨౪॥

తా॥ అనన్తరము దూతలు వచ్చి సత్పురుషుఁడయిన యావర్తకుడు యెచ్చటనున్నాడో యచ్చటనే యాధనమునుజూచి వీరలే దొఙ్గలని యావర్తకుల నిద్దరినికట్టి తీసికొనివెళ్లిరి.

శ్లో॥ హర్షేణధావమానాశ్చ ఊచుర్నృపసమీపతః।
తస్కరౌద్వౌసమానీతౌ విలోక్యాజ్ఞాపయప్రభో ॥౨౫॥

తా॥ ఆదూతలు ఇద్దరు దొఙ్గలను తీసికొని సన్తోషముతో శీఘ్రముగా చన్ద్రకేతు మహారాజు వద్దకు వచ్చి ఓరాజా! ఇద్దరు దొఙ్గలను పట్టి తెచ్చితిమి, వీరలఁజూచి చేయుపని నాజ్ఞాపిమ్పుడు అని యడిగెను.

శ్లో॥ రాజ్ఞాఽజ్ఞప్తాస్తతశ్శీఘ్రమ్ దృఢమ్బద్ధ్వాతుతావుభౌ।
స్థాపితౌచమహాదుర్గే కారాగారేఽవిచారతః ॥౨౬॥

తా॥ అనన్తరమా భటులు రాజుచే నాజ్ఞాపిమ్పబడినవారై విచారణ లేకున్డ వర్తకు లిద్దఱిని సఙ్కెళ్లువేసి శీఘ్రముగా కఠినమైన బన్ధిఖానా యన్దుఇఞ్చినవారైరి.

శ్లో॥ మాయయాసత్య దేవస్య నశ్రుతఙ్కైస్తయోర్వచః।
తత స్తయోర్ధనమ్ రాజా గృహీతమ్ చన్ద్రకేతునా॥౨౭॥

తా॥ సత్యదేవునియొక్క మహిమచే వర్తకులు చెప్పుకొనుచున్న సఙ్గతులు ఎవరిచేతనున్ను వినబడనివాయెను. వారిని ఖయిదుచేసిన తర్వాత వారి సమ్బన్ధమయిన ధనము రాజుచేతీసికోబడెను.

శ్లో॥ తతఃపఞ్చవిధైశ్చూర్ణైః రఙ్గవల్లీమ్ప్రకల్పయేత్।
తస్యోపరిన్యసేద్వస్త్రమ్ సదశమ్నూతనన్దృఢమ్॥౨౮॥

తా॥ గోమయముచేత చక్కఁగా అలికిన తర్వాత అయిదు రఙ్గులుగల ముగ్గులచేత నలఙ్కరిఞ్చి అన్దుమీద శ్రేష్టమ్బగు నఞ్చుగల నూతనవస్త్రమును బఱచవలయును.

శ్లో॥ తచ్ఛాపాచ్చతయోర్గేహే భార్యాచై వాతిదుఃఖితా।
చోరేణాపహృతమ్సర్వమ్ గృహేయచ్చస్థితన్ధనమ్॥౨౯॥

తా॥ సత్యదేవుని శాపమువల్లనే వారి గృహమన్దున్డు భార్య కూడ మిక్కిలి దుఃఖము ననుభవిఞ్చెను. అది యేమనగా గృహమన్దున్న ధనమన్తయు దొఙ్గలు అపహరిఞ్చిరి.

శ్లో॥ ఆధివ్యాధిసమాయుక్తా క్షుత్పిపాసాదిదుఃఖితా।
అన్న చిన్తాపరాభూత్వా బభ్రామచగృహేగృహే॥౩౦॥

తా॥ ఇఙ్కా మనోవ్యధ శరీరబాధలుకలదై యాకలిదప్పులు కలిగి అన్న మెచ్చటదొరుకునను విచారముకలిగి ప్రతిగృహమన్దు దిరుగుచున్డెను.

శ్లో॥ కళావతీతికన్యాఽపి బభ్రామప్రతివాసరమ్।
ఏకస్మిన్దివసేయాతా క్షుథార్తాద్విజమన్దిరమ్ ॥30॥

తా॥ కలావతియను నతని కుమార్తెయున్నూ ప్రతిదినము యాచనకొఱకుఁ దిరుగుచున్డెను, ఇట్లు తిరుగుచున్డగా నొకా నొక దినమ్మున ఆకలి కలదై ఒక బ్రాహ్మణ గృహమును గూర్చి వెళ్ళినదాయెను.

శ్లో॥ గత్వాఽపశ్యతన్తత్ర సత్యనారాయణస్యచ।
ఉపవిశ్యకథాన్శ్రుత్వా వరమ్ప్రార్థితవత్యపి॥31॥

తా॥ ఆబ్రాహ్మణుని గృహమునకు వెళ్ళి సత్యనారాయణవ్రతమునుజూచి తదనన్తరమ్మున కూర్చున్ని వ్రతకథను విని సత్యదేవుని గూర్చి మిక్కిలి ప్రార్థిఞ్చినదాయెను.

శ్లో॥ ప్రసాదభక్షణఙ్కృత్వా యయౌరాత్రఙ్గృహమ్ప్రతి।
మాతాకలావతీఙ్కన్యామ్ కథయామాసప్రేమతః ॥33॥

తా॥ ప్రసాదమును భక్షిఞ్చి రాత్రియన్దు ఇన్టికి వెళ్లెను. తల్లి ప్రేమగల తన కుమార్తెను ప్రశ్నిఞ్చెను.

శ్లో॥ పుత్రీరాత్రౌస్థితాకుత్ర కిమ్ తేమనసివతన్తే।
కన్యాకలావతీప్రాహ మాతరమ్ప్రతిసత్వరమ్ ॥34॥

తా॥ రాత్రికాలము కొన్త గడచుటచే పయఃకాలమన్దున్ని పెనిమిటి సమీపమన్దు లేకున్డుట చేత తల్లి సమ్శయము కలదై ఓ పుత్రికా!యిన్తరాత్రి యచ్చటనున్నావు? నీమనస్సులో నేమి సఙ్కల్పము కలిగినదని శిక్షాపూర్వకముగా నడుగగా కలావతియనుచిన్నది, తల్లి యొక్క మనస్సును తెలిసికొని ఆలోచనలేకున్డ త్వరగా జవాబిచ్చెను.

శ్లో॥ ద్విజాలయేవ్రతమ్ మాతః దృష్టమ్వాఞ్ఛితసిద్ధిదమ్।
తచ్ఛృత్వాకన్యకావాక్యమ్ వ్రతఙ్కర్తుమ్సముద్యతాః॥౩౫॥

తా॥ ఓ తల్లీ! బ్రాహ్మణునియొక్క గృహమన్దు సమస్తకోరికల నిచ్చు సత్యనారాయణ వ్రతమును జూచితినని చెప్పెను. ఆ పుత్రికయొక్క వాక్యమును వినగానే పూర్వము తన పెనిమిటియొక్క ప్రతిజ్ఞ జ్ఞాపకము తెచ్చుకొని యిన్దువల్ల గదా యిన్తకష్టముల పాలయితిమని యావ్రతమును జేయుటకు ప్రారమ్భిఞ్చె ను.

శ్లో॥ సాముదాతువణిగ్భార్యా సత్యనారాయణస్యవై।
వ్రతఞ్చక్రేతదాసాధ్వీ బన్ధుభిస్స్వజనైస్సహ॥౩౬॥

తా॥ వర్తకుని భార్యయైన లీలావతి బన్ధుజనులతో గూడ తక్షణమే సత్యవ్రతమును జేసెను.

శ్లో॥ భర్తృజామాతరౌక్షిప్ర మాగచ్ఛేతామ్స్వమాశ్రమమ్।
అపరాధఞ్చమే భర్తృర్జామాతుః క్షన్తుమర్హసి॥౩౭॥

తా॥ నాపెనిమిటి, అల్లుడున్నూ త్వరగానిన్టికి వచ్చెదరు గాక, వారియొక్క తప్పును క్షమిఞ్చవలెనని ఆదేవుని ప్రార్థిఞ్చెను.

శ్లో॥ వ్రతేనానేనసన్తుష్టో సత్యనారాయణః ప్రభుః।
దర్శయామాసస్వప్నమ్హి చన్ద్రకేతోర్నృపస్యచ॥౩౮॥

తా॥ సమర్థుఁడయిన యా సత్యనారాయణమూర్తి యీవ్రతముచే సన్తోషిఞ్చి నవాఁడై చన్ద్రకేతు మహారాజనకు స్వప్నమును కనబఱచెను.

శ్లో॥ బన్ధితౌమోచయప్రాతః వణిజౌనృపసత్తిమ।
దేయన్ధనఞ్చతత్సర్వమ్ గృహీతమ్యత్వయాఽధునా॥౩౯॥

తా॥ ఓ రాజా! ఉదయమున బన్ధిఖ్చియున్న వర్తకుల నిద్దరను ప్రాతఃకాలమ్మున విడిపిఞ్చి నీవుదీసికొనిన ధనమన్తయు నియ్యతగినది.

శ్లో॥ నోచేత్వామ్నాశయిష్యామి సరాజ్యధనపుత్రకమ్।
ఏవమాభాష్యరాజానమ్ ధ్యానగమ్యోఽభవత్ప్రభుః ॥౪౦॥

తా॥ ఆప్రకారము చేయని యెడల నీరాజ్యము,నీధనము,నీపుత్రులతోగూడిన నిన్ను నశిమ్పజేసెదనని రాజునుగూర్చి స్వప్నమన్దుజెప్పి సత్యనారాయణ మూర్తి యదృశుడాయెను.

శ్లో॥ తతఃప్రభాతసమయే రాజాచస్వజనైస్సహ।
ఉపవిశ్యసభామధ్యే ప్రాహస్వప్నజ్జనమ్ప్రతి॥౪౧॥

తా॥ పిమ్మట ఆ చన్ద్రకేతు మహారాజు ప్రాతః కాలమన్దు -స్వజనులతో గూడుకొని సభామధ్యమ్మున కూర్చున్డి తనకు రాత్రి యన్దు సమ్భవిఞ్చిన స్వప్నమును ప్రజలతో జెప్పినవాడాయెను.

శ్లో॥ బద్ధౌమహాజనౌశీఘ్రమ్ మోచయధ్వమ్వణిక్సుతౌ।
ఇతి రాజ్ఞోవచశ్శ్రుత్వా మోచయిత్వా మహాజనౌ ॥౪౨॥

తా॥ ఆ రాజు స్వప్నవృత్తాన్తమును జెప్పి బన్ధిఖానాలోనున్న మహాత్ములయిన వర్తకులను విడిపిమ్పుడని పలుకఁగా నావాక్యమును విని యామహాత్ములను విడిపిఞ్చిరి.

శ్లో॥ సమానీయనృపస్యాగ్రే ప్రాహుస్తైవినయాన్వితాః।
ఆనీతౌద్వౌవణిక్పుత్రౌ ముక్తానిగళబన్ధనాత్ ॥౪౩॥

తా॥ తీసికొనివచ్చి రాజుయొక్క మున్దరను వినయము కలవారయిన భటులు వర్తకులిద్దజను సఙ్కెళ్లనున్డి విడిపిఞ్చి తీసికొని రాబడిని పలికిరి.

శ్లో॥ తతోమహాజనౌనత్వా చన్ద్రకేతుఙ్కృపోత్తమమ్।
స్మరన్తౌ పూర్వవృత్తాన్తమ్ నోచతుర్భయవిహ్వలాః ॥౪౪॥

తా॥ ఆ భటులు చెప్పిన తర్వాత మహాత్ములయిన యావర్తకులు రాజ శ్రేష్ఠుఁడయిన యా చన్ద్రకేతు మహారాజునకు నమస్కరిఞ్చి, విచారిఞ్చి, విచారణలేక శిక్షిఞ్చిన పూర్వవృత్తాన్తమును జ్ఞప్తికి తెచ్చుకొని తిరిగి విచారణ లేకున్డ యేమి శిక్షవేయునోయని భయముచేత నేమియు పలుకక యూరకున్డిరి.

శ్లో॥ రాజావణిక్సుతౌవీక్ష్య వచఃప్రోవాచసాదరమ్।
దైవాత్ప్రాప్తమ్ మహద్దుఃఖ మిదానీమ్ నాస్తివైభయమ్ ॥౪౫॥

తా॥ ఆచన్ద్రకేతు మహారాజు వర్తకులనుజూచి యిదివఱకు యీగొప్ప దుఃఖము దైవాధీనముగా కలిగినది. ఇప్పుడు మీకు యేమియు భయము లేదని ధైర్యవాక్యము బలికెను.

శ్లో॥ తదానిగళసన్త్యాగమ్ క్షౌరకర్మాద్యకారయత్।
వస్త్రాద్యలఙ్కృతిన్దత్వా పరితోష్యనృపశ్చతౌ ॥౪౬॥

తా॥ అప్పుడే సఙ్కెళ్లూడదీయిఞ్చి గౌరకర్మ మొదలయిన వానిని చేయిఞ్చెను. పిమ్మట వస్త్రాలఙ్కారములిచ్చి వారిని సన్తోషిమ్ప జేసి

శ్లో॥ పురస్కృత్యవణిక్పుత్రౌ వచసాతోషయద్భృశమ్।
పురానీతన్తుయద్ద్రవ్యమ్ ద్విగుణీకృత్యదత్తవాన్ ॥౪౭॥

తా॥ అవర్తకుల నిరువురను గౌరవిఞ్చి స్తోత్రవాక్యములచే మిక్కిలి సన్తోషపఱచినవాడై పూర్వమ్మున తానుగ్రహిఞ్చిన యే ద్రవ్యముకలదో ఆద్రవ్యమును రెట్టిమ్పుచేసి తిరిగి యిచ్చినవాడాయెను.

శ్లో॥ ప్రోవాచతౌతతోరాజా గచ్ఛసాధోనిజాశ్రమమ్।

రాజానమ్ప్రణిపత్యాహ గన్తవ్యమ్త్వత్ప్రసాదతః ॥౪౮॥

తా॥ సత్కారము జరిగిన తర్వాత రాజు ఓ వర్తకులారా! మీయిన్టికి వెళ్లుమా అని పలికెను. పిమ్మట ఆవర్తకులు రాజునకు నమస్కరిఞ్చి యనుగ్రహమువలన నిన్టికి వెళ్ళుటకలిగినదనిపలికెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్ తృతీయోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - చతుర్థోఽధ్యాయము

సూతః ॥ శ్లో॥ యాత్రాఙ్కృత్వాతతస్సాధుర్మఙ్గళాచారపూర్వకమ్।
బ్రాహ్మణేభ్యోధనన్దత్వా యయౌస్వనగరమ్ప్రతి॥౧॥

తా॥ అటుపిమ్మట సాధువు మఙ్గళాచారపూర్వకముగ యాత్రజేసి యాసమయమ్మున బ్రాహ్మణులకు ధనమునిచ్చి తనపట్టణమునకుఁ బయలు వెడలెను.

శ్లో॥ కియద్దూరఙ్గతేసాధౌ సత్యనారాయణఃప్రభుః।
జిజ్ఞాసాఙ్కృతవాన్ సాధో నౌకాయామ స్తికిన్తవ ॥౨॥

తా॥ కొన్తదూరము వెళ్ళగా నప్పుడు శ్రీసత్యనారాయణ ప్రభువు వీని మనస్సును పరీక్షిమ్పదలమ్పుతో విరాగిగా నచ్చటికివచ్చి ఓ సాధూ! నీపడవలోనున్న సరుకేమిటియని యడిగెను.

శ్లో॥ తతోమహాజనౌమత్తౌ హేళయాచప్రహస్యవై।
కథమ్పృచ్ఛసిభోదణ్డిన్ ముద్రామ్ నేతుఙ్కిమిచ్ఛసి ॥3॥

తా॥ అప్పుడా వర్తకులు మత్తులయి పరిహాసము జేయుచు నోసన్యాసీ! డబ్బుదీసికొనుతలమ్పు నీకున్నదిగాబోలు మాపడవలో.

శ్లో॥ లతాపత్రాదికఞ్చైవ వర్తతేతరణౌమమ।
ఇత్యుక్తమ్వచనమ్శ్రుత్వా సత్యమ్భవతుతేవచః ॥౪॥

తా॥ అనన్తర మావర్తకులు ప్రారబ్ధవశముచేత ఆనావయన్దు ఆకులు, తీగెలున్న వియని యనఁగా నాపరుష వాక్కును స్వామి విని నీవు పలికినమాట సత్యమగుగాక యని పలికెను.

శ్లో॥ ఏవముక్త్వాగతశ్శీఘ్రమ్ దణ్డీతస్యసమీపతః।
కియద్దూరన్తతోగత్వా స్థితస్సిన్ధుసమీపతః ॥౫॥

తా॥ ఈప్రకారము సన్యాసి ఆవర్తకుని దగ్గఱ పలికినవాఁడై సముద్రమునకు కొన్తదూరమువెళ్ళి ఆసముద్రసమీపమన్దే యున్డిన వాఁడాయెను.

శ్లో॥ గతేదణ్డిసాధుశ్చ కృతనిత్యక్రియ స్తథా।
ఉత్థితాన్తరణీందృష్ట్వా విస్మయమ్పరమమ్యయా॥౬॥

తా॥ అన్తట సాధువు నిత్యకృత్యముల తీర్చుకొని మిక్కిలి తేలియున్న పడవనుజూచి గొప్పయాశ్చర్యమును బొన్దెను.

శ్లో॥ దృష్ట్వాలతాదికఞ్చైవ మూర్ఛితోన్యపతద్భువి।
లబ్ధసంజ్ఞోవణిక్పుత్ర స్తతశ్శోకాన్వితోఽభవత్ ॥౭॥

తా॥ పడవయన్దున్న యాకులు, తీగెలు, మొదలయిన వానినిఁ జూచి తానుఇచ్చిన పెట్టెలు లేకపోవడముచేత మూర్ఛను బొన్దినవాఁడై భూమియన్దుపడి దొర్లుచు కొట్టుకొనుచు తెలివిలేక కొన్తసేపున్డిన పిమ్మట తెలివి తెచ్చుకొని ధనమన్తా వృథాగా ఆకులయి పోయెనని విచారముగలవాఁడై యున్డెను.

శ్లో॥ తదాతుదుహితఃకాన్తో వచనఞ్చేదమబ్రవీత్।
కిమర్థఙ్క్రియతేశోక శ్శాపోదత్తశ్చదణ్డినా॥౮॥

తా॥ ఆ విచారమును బొన్దుకాలమన్దు అల్లుడు ఓమామా! యెన్దుకు దుఃఖఇఞ్చడము, ఆసన్యాసిచే శాపమియ్యబడినదని పలికెను.

శ్లో॥ శక్యతేతేనసర్వంహి కర్తుఞ్చాత్రనసమ్శయః।
అత స్తమ్శరణమ్యామో వాఞ్ఛితార్థోభవిష్యతి॥౯॥

తా॥ ఈసన్యాసి సమస్తమును సృష్టిఇుఽ్చటకును, సమ్హారిఇుఽ్చటకును, సమర్థుడు కనుక వారిని శరణుజొచ్చెదము, వారు మనదుఃఖమును నిశ్చయముగ పోగొట్టగలరు. మన కోరికలు సిద్ధిమ్పకలవని అల్లుఁడనెను.

శ్లో॥ జామాతుర్వచనమ్శ్రుత్వా తత్సకాశజ్గతోవణిక్।
దృష్ట్వాచదణ్డినమ్భక్త్యా నత్వాపోవాచసాదరమ్ ॥౧౦॥

తా॥ అల్లునియొక్క వాక్యమునువిని సన్యాసియొద్దకు వెళ్ళిచూచి భక్తిచే సమస్కరిఇ్చి ఆదరణతో కూడినవాఁడై ఒక వాక్యముపలికెను.

శ్లో॥ క్షమస్వచాపరాధమ్మే యదుక్తన్తవసన్నిధౌ।
ఏవమ్పునఃపునర్నత్వా మహాశోకాకులోఽభవత్ ॥౧౧॥

తా॥ ఓయీ! మహానుభావా! మీవద్ద యే యనృతవాక్యము పలుకబడెనో దానినన్తను క్షమిమ్పుమని మాటి మాటికి సమస్కరిఇుఽ్చచున్నవాడై గొప్పదుఃఖమును బొన్దుచున్న వాఁడాయెను.

శ్లో॥ ప్రోవాచవచనన్దణ్డీ విలపన్తమ్విలోక్యచ।
మారోదీశ్శృణుమద్వాక్యమ్ మమపూజాబహిర్ముఖః।
మమాజ్ఞయాచదుర్బుద్ధేలబ్ధన్దుఃఖమ్ ముహుర్ముహుః ॥౧౨॥

తా॥ పిమ్మట సన్యాసి దుఃఖిఇుఽ్చచున్డిన వర్తకునిజూచి ఓ వర్తకుఁడా! నామాటలనువినుము, ఓజ్ఞానహీనుఁడా! నాపూజను విడిచి వేయుటచే నాయాజ్ఞవలన మాటి మాటికి దుఃఖము సమ్భవిఇుఽ్చచున్నదని చెప్పెను.

శ్లో॥ తచ్ఛ్రుత్వాభగవద్వాక్యమ్ స్తుతిఙ్కర్తుమ్సముద్యతః ॥౧౩॥

తా॥ అభగవన్తుని వాక్యమునువిని స్తోత్రమును జేయుటకు ప్రారమ్భిఞ్చెను.

సాధుః ॥ శ్లో ॥ త్వన్మాయామోహితాస్సర్వే బ్రహ్మాద్యాస్త్రిదివౌకసః।
నజానన్తిగుణాన్రూపమ్ తవాశ్చర్యమిదమ్ప్రభో ॥౧౪॥

తా॥ ఓయి మహానుభావా! బ్రహ్మమొదలగు సమస్తదేవతలు దేవరవారిమాయచే మోహపెట్టబడి యాశ్చర్యకరమగు నీ సగుణ రూపమునే దెలిసికొనలేకయున్డగా నిర్గుణస్వరూపము మనోవాక్కుల కన్దనిది దెలిసికొనశక్యముగాదు స్వామీ.

శ్లో ॥ మూఢోఽహన్త్వాఙ్కథఙ్జానే మోహితస్తవమాయయా।
ప్రశీదపూజయిష్యామి యథావిభవవిస్తరమ్ ॥౧౫॥

తా॥ నేను మూఢుఁడను. దేవరవారి మాయచే మోహిమ్పబడి మిమ్ము నేప్రకారము దెలిసికొనఁగలను? ఇన్తటినుఞ్చి నావిభవము కొలఁది మిమ్ము పూజిఞ్చెదను. అనుగ్రహిమ్పుము.

శ్లో॥ పురావిత్తఞ్చయత్సర్వ మనుగృహ్ణీష్వతత్ప్రభో ।
పాహిమామ్ పున్డరీకాక్షత్వా మద్యశరణాగతమ్।
శ్రుత్వాభక్తియుతమ్వాక్యమ్ పరితుష్టోజనార్ధనః।
వరఞ్చవాఞ్ఛితన్దత్వా తత్రైవాన్తరధీయత ॥౧౬॥

తా॥ ఓ స్వామీ! నాపూర్వధనము నన్తను అనుగ్రహిమ్పుము, (ఇమ్ము) ఓ పున్డరీకాక్షా! శరణాగతుఁడనైన నన్ను నిప్పుడు రక్షిమ్పుము; అను భక్తిగల యావర్తకుని వాక్యమును విని సన్తోషము గలవాఁడై విష్ణుమూర్తి కోరిన కోరికలనిచ్చి అచ్చటనే కనఁబడకపోయెను.

శ్లో॥ తతోనావమ్సమారుహ్య దృష్ట్వావిత్తప్రపూరితామ్।
కృపయాసత్య దేవస్య సఫలమ్వాఞ్ఛితమ్మమ।
ఇత్యుక్త్వాస్వజనైస్సార్థమ్ పూజాఙ్కృత్వాయథావిధి।
హర్షేణచాభవత్పూర్ణ సత్యదేవప్రసాదతః।
నావమ్సమ్యోజ్యకృతవాన్ స్వదేశగమనన్తతః॥౧౭॥

తా॥ అన్తర్ధానమయిన తర్వాత నావను యెక్కి ధనముచేనిన్డిన దానిగాజూచి సత్యనారాయణుని దయచేత నాకోరిక ఫలయుక్తమయినదని పలికి తన స్వజనులతోకూడి సత్యవ్రతముజేసి సత్యనారాయణుని యనుగ్రహమువలన సన్తోషముగలవాఁడై పిమ్మట ఆఓడను చక్కగా సిద్ధపరచి తన దేశమునకు ప్రయాణముచేసెను.

శ్లో॥ సాధుర్జామాతరమ్ప్రాహ పశ్యరత్నపురీమ్మమ।
దూతఞ్చప్రేషయామాస నిజవిత్తస్యరక్షకమ్॥౧౮॥

తా॥ పిమ్మట ఓయల్లుడా! నారత్నపురిని చూడుమని వర్తకుడు అల్లునిగూర్చి పలికెను. తన ధన సంరక్షకుఁడయిన భటుని ఆపట్టణముకుఁ బమ్పెను.

శ్లో॥ దూతోఽసౌనగరఙ్గత్వా సాధుభార్యామ్విలోక్యచ।
ప్రోవాచాత్మహితమ్వాక్యమ్ సత్వాబద్ధ్వాఞ్జలిస్తదా॥౧౯॥

తా॥ తఋవాత ఆభటుడు నగరముకువెళ్ళి వర్తకునిభార్యను జూచి నమస్కరిఞ్చి అఞ్జలిని పట్టినవాఁడై ఆమెకు హితమైన వాక్యమును బలికెను.

శ్లో॥ నికటేనగరస్యైవ జామాత్రాసహితోవణిక్।
ఆగతోబన్ధువర్గైశ్చ స్వజనైర్బహుభిర్యుతః॥౨౦॥

తా॥ఓయమ్మా!మీపెనిమిటియయిన వర్తకుడు మీయల్లునితోకూడి బన్ధువులతోను, నౌకర్లతోను, కూడిన వారయిగ్రామ సమీపమునకు వచ్చియున్నారని పలికెను.

శ్లో॥ శ్రుత్వాదూతముఖాద్వాక్యమ్ మహాహర్షవతీసతీ।
సత్యపూజాన్తతఃకృత్వా ప్రోవాచతనుజామ్ప్రతి ॥౨౧॥

తా॥ సన్తోషముగల ప్రతివ్రతయైన యావర్తకుని భార్య భటునివల్ల ఆవార్తనువిని వెన్టనే సత్యనారాయణ పూజను చేసి కుమార్తెను గూర్చి ఒకానొక వాక్యమును పలికెను.

శ్లో॥ వ్రజామిశీఘ్రమాగచ్ఛ సాధుసన్దర్శనాయచ।
ఇతిమాతృవచశ్శ్రుత్వా వ్రతఙృత్వాసమాప్యచ।
ప్రసాదఞ్చ పరిత్యజ్య గతాసాఽపిపతిమ్ప్రతి॥౨౨॥

తా॥ ఓ యమ్మాయీ! నేను నీతన్డ్రిగారిని జూచుటకు వెళ్లుచున్నాను. నీవును శీఘ్రముగా సత్యనారాయణ పూజను చేసికొని రమ్ము. తల్లి కుమార్తెతో చెప్పగా ఆమె విని వెన్టనే సత్యనారాయణ పూజను చేసికొని ప్రసాదమును విడిచివేసి పెనిమిటిని జూచుటకు వెళ్లినదాయెను.

శ్లో॥ తేనరుష్టస్సత్యదేవో భర్తారన్తరణీన్తదా।
సమ్హృత్యచధనైస్సార్థమ్ జలేతస్మిన్నమజ్జయత్ ॥౨౩॥

తా॥ ఆ కుమార్తె ప్రసాదమును వదలిపెట్టుచే సత్యనారాయణమూర్తి కోపముగలవాఁడై ఆచిన్నదాని పెనిమిటిని నావను కనపడకున్డా చేసి సముద్రముయొక్క ఉదకమన్దు ధనములతోకూడా ముఞ్చివేసిన వాఁడాయెను.

శ్లో॥ దృష్ట్వాతథావిధాంనావమ్ కన్యాఞ్చ బహుదుఃఖితామ్।
భీతేనమనసాదుఃఖ మాపురాశ్చర్యమన్తికాః ॥౨౪॥

తా॥ దగ్గఱనున్న జనులు మునిగిన నావను, దుఃఖముగల యా చిన్న దానినిజూచి వర్తకుడు తమవలన కలిగినదని యనునేమో యనుభయముచేత దుఃఖమును అకస్మాత్తుగా సమ్భవిఞ్చినదని యాశ్చర్యమును బొన్దుచున్నది.

శ్లో॥ చిన్తమానాశ్చతసర్వే బభూవు స్తీరవాసకాః।
తతో లీలావతీకన్యామ్ దృష్ట్వాసావిహ్వాలాభవత్ ॥౨౫॥

తా॥ ఆతీరవాసులన్దఱు విచారముగలవారై యున్దిరి. పిమ్మట లీలావతియను నావర్తకునిభార్య దుఃఖమును బొన్దుచున్దిన కుమార్తెనుజూచి పరవశురాలై యున్దెను.

శ్లో॥ విలలాపాతిదుఃఖేన భర్తారఞ్చేదమబ్రవీత్।
ఇదానీమ్ నౌకయాసార్ధమ్ శథమ్సోఽభూదలక్షితః॥౨౬॥

తా॥ అనన్తరమమ్ దతనిభార్య అతిదుఃఖము గలదయి దుఃఖిఞ్చెను. పెనిమిటినిగూర్చి ఒకా నొక వాక్యమును పలికెను. అది యే మనఁగా యిప్పుడు మన యల్లుడు ఓడతోకూడా కనపడకున్దా యే హేతువచే నున్దెను.

శ్లో॥ నజానేకస్యదేవస్య హేలయానౌశ్చసాహృతా।
సత్య దేవస్యమాహాత్మ్యమ్ జ్ఞాతుమ్వక్తుంనశక్యతే ॥౨౭॥

తా॥ ఏ దేవుని విలాసము చేత యీప్రకారము జరిగినదో తెలియకున్నది. సత్యదేవునియొక్క మహిమను తెలిసికొని జెప్పుటకు యెవరితరముగాదని పలికెను.

శ్లో॥ ఇత్యుక్త్వావిలలాపైవ తతశ్చస్వజనైస్సహ।
తతో లీలావతీకన్యామ్ క్రోడీకృత్వారురోదహ ॥౨౮॥

తా॥ ఈ ప్రకారము పెనిమిటినిగూర్చి పలికి బన్ధుజనముతో కూడా లీలావతి యను వర్తకుని భార్య కుమార్తెను కౌగలిఇుచ్చుకొని యల్లునిగూర్చి దుఃఖిఇచ్చెను.

శ్లో॥ తతఃకలావతీకన్యా నష్టేస్వామినిదుఃఖితా।
గృహీత్వాపాదుకాన్తస్య హ్యనుగన్తుమ్మనోదధౌ ॥౨౯॥

తా॥ పిమ్మట కలావతి యను నావర్తకుని కుమార్తె పెనిమిటి కనపడని హేతువువలన ఆచిన్నది మఱియొక తలమ్పుతో భర్తయొక్క పాదరక్షలను తీసికొని సహగమనము చేయుట కొఱకు ప్రయత్నిఇచ్చెను.

శ్లో॥ కన్యాయాశ్చరితమ్దృష్ట్వా సభార్యస్వజనోవణిక్।
అతిశోకేనసన్తప్తః చిన్తయామాసధర్మవిత్ ॥౩౦॥

తా॥ భార్యా బన్ధువులతో గూడినవాఁడై ధర్మము తెలిసిన యావర్తకుడు కన్యయొక్క సహగమన ప్రయత్నముచూచిమిక్కిలి దుఃఖముగలవాఁడై విచారిఇచ్చెను.

శ్లో॥ హృతావాసత్యదేవేన భ్రాన్తోఽహమ్సత్యమాయయా।
సత్యపూజామ్ కరిష్యామి యథావిభవవిస్తరమ్।
ఇతిసర్వాన్సమాహూయ కథయిత్వామనోగతమ్।
సత్వాచదణ్డవద్భూమౌ సత్యదేవమ్పునఃపునః ॥౩౧॥

తా॥ సత్యనారాయణమూర్తిచే నపహరిమ్పబడినదా! నే నతని మాయచే భ్రాన్తి నన్దితినా! అని విచారిఇచ్చి సత్యనారాయణమూర్తి యొక్క మహిమచేతనే కలిగినదని నిశ్చయిఇుచ్చుకొని సత్యనారాయణపూజను నావైభవమునకు తగినట్లు చేయగలనని యిది వఱకువలె మనస్సుననుఇచ్చిన మఱపు కలుగునని సాక్ష్యము కొఱకు నన్దఱను పిలిచి చెప్పి వర్తకుడు యాదేవునకు నమస్కారముచేసి యూరకున్డెను.

శ్లో॥ తతస్తుష్టస్సత్యదేవో దీనానామ్ పరిపాలకః।
జనాదవచనఞ్చైవ కృపయాభక్తవత్సల॥౩౨॥

తా॥ ఆప్రకారము వర్తకుడు మ్రొక్కినతర్వాత దీనులను రక్షిఇచ్చునట్టిన్నీ భక్తులయన్డు ప్రేమగల సత్యనారాయణమూర్తి వారి భక్తికి మెచ్చి దయచేత నొకానొక వాక్యమును పలికెను.

శ్లో॥ త్యక్త్వా ప్రసాదన్తే కన్యాపతిన్ద్రష్టుంసమాగతా।
అతోఽదృష్టోభవత్తస్యాః కన్యకాయాఃపతిర్ధ్రువమ్॥౩౩॥

తా॥ నీకుమార్తె ప్రసాదమును భక్షిమ్పక నిరాకరిఇచ్చి వచ్చినది. అన్దువల్ల నీయల్లుడు కనబడుటలేదు, నిశ్చయము.

శ్లో॥ గృహఙ్గత్వాప్రసాదఞ్చ భుక్త్వాసాయాతి చేత్పునః।
లబ్ధభర్త్రీసుతాసాధో భవిష్యతినసంశయః॥౩౪॥

తా॥ ఓవర్తకుఁడా! నీకుమార్తె యిన్టికి వెళ్ళి ప్రసాదమును భుజిఇచ్చి తిరిగి వచ్చినయెడల పెనిమిటిని చూడగలదు. సంశయము లేదు అని పలికెను.

శ్లో॥ కన్యకాతాదృశమ్వాక్యమ్ శ్రుత్వాగగనమన్డలాత్।
క్షిప్రన్తదాగృహఙ్గత్వా ప్రాసాదమనుభుజ్యచ।
సాపశ్చాత్పునరాగత్యా దదర్శసజనమ్పతిమ్॥౩౫॥

తా॥ ఆచిన్నది యాకాశమునున్డి వాక్యమును విని త్వరలో యిన్టికి వెళ్లి ప్రసాదమును భుజిఇచ్చి తిఱుగవచ్చి పరివారముతో గూడిన పెనిమిటిని జూచెను.

శ్లో॥ తతఃకలావతీకన్యా జగాదపితరమ్ప్రతి।
ఇదానీమ్ స్వగృహంయాహి విళమ్బకురుషేకథమ్॥౩౬॥

తా॥ పిమ్మట కళావతియను చిన్నది తన్డ్రిని గూర్చి ఆలస్యముచేయక యిన్టికి వెళ్లుదమని పలికెను.

శ్లో॥ తచ్ఛృత్వాకన్యకావాక్యమ్ సన్తుష్టోఽభూద్వణిక్సుతః।
పూజనంత్యదేవస్య కృత్వావిధివిధానతః।
ధనై ర్బన్ధుగణై స్సార్థమ్ జగామనిజమన్దిరమ్ ॥౩౭॥

తా॥ పిదప నాచిన్నదాని వాక్యమును విని వర్తకుడు సన్తోషయుక్తుఁడై సత్యనారాయణ వ్రతముజేసి ధనముతో బన్ధుజనముతోగూడి తనయిన్టికి వెళ్ళెను.

శ్లో॥ పౌర్ణమాస్యాఞ్చ సఙ్క్రాన్తౌ కృతవాన్సత్యపూజనమ్।
ఇహలోకేసుఖమ్భుక్త్వా చాన్తేసత్యపురమ్యయౌ ॥౩౮॥

తా॥ అది మొదలు వతకుఁడు ప్రతి పూర్ణిమా సఙ్క్రాన్తుల యన్దు సత్యనారాయణ వ్రతమును జేసినవాఁడై ఇహలోకమన్దు సుఖమననుభవిఞ్చి జీవితాన్తమ్మున వైకుణ్ఠముచేరెను.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్ చతుర్థోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

శ్రీ సత్యనారాయణ వ్రత కథ - పఞ్చమోఽధ్యాయము

సూతః ॥ శ్లో॥ అథాన్యత్సమ్ప్రవక్ష్యామి శృణుధ్వమ్మునిసత్తమాః।
ఆసీత్తుఙ్గధ్వజో రాజా ప్రజాపాలనతత్పరః ॥౧॥

తా॥ అనన్తరము ఓ మునిశ్రేష్ఠులారా! మఱియొక కథను చెప్పుచున్నాను వినుడు. ప్రజలనుచక్కగా పరిపాలిఞ్చుచున్న తుఙ్గధ్వజుడను నొకానొక రాజు గలడు.

శ్లో॥ ఏకదాసవనఙ్గత్వా హత్వాబహూవిధాన్పశూన్ ।.
ఆగత్యబిల్వమూలఞ్చ దృష్ట్వాసత్యస్యపూజనమ్ ॥౨॥

తా॥ ఆరాజు ఒకానొకప్పుడు వనమునుగూర్చి వెళ్ళి అనేక విధములయిన మృగములను జమ్పి ఒక మారేడు వృక్షమూలమునకు వచ్చి సత్యనారాయణ మూర్తి యొక్క వ్రతమును జూచెను.

శ్లో॥ గోపాఃకుర్వన్తిసన్తుష్టా భక్తియుక్తాస్సబాన్ధవాః।
రాజాదృష్ట్వాతుద ర్పేణ నగత్వాతమ్నానామసః ॥3॥

తా॥ గొల్లలు బన్ధువులతో గూడి సత్యనారాయణ వ్రతమును మిక్కిలి భక్తి శ్రద్ధలతో కూడినవారై సన్తోషయుక్తముగ జేయుచున్నారని ఆరాజు తెలిసికొని గర్వముచేతను ఆసత్యదేవుని గూర్చి ఆస్థలమునకు వెళ్ళినన్నీ నమస్కరిఞ్చని వాఁడాయెను.

శ్లో॥ తతోగోపగణాస్సర్వే ప్రసాదమ్నృపసన్నిధౌ।
సమ్స్థాప్యపునరాగత్య భుక్త్వాస్సర్వేయథేప్సితమ్ ॥౪॥

తా॥ పిమ్మట గోపాలకులన్దఱు రాజు వచ్చినాడను గౌరవముతో ప్రసాదమును రాజు సమీపమునన్దుఞ్చి తిరిగినచ్చి స్వేచ్ఛగా భుజిఞ్చిరి.

శ్లో॥ తతః ప్రసాదమ్సన్త్యజ్య రాజాదుఃఖమవాపసః।

తస్యపుత్రశతమ్నష్టమ్ ధనధాన్యాదికఞ్చయత్ ॥౫॥

తా॥ అటుపిమ్మట ఆరాజు ప్రసాదమును పరిహరిఞ్చి చాలా దుఃఖమును బొన్దెను. ఆదుఃఖమేమనగా నతనికినూఱుగురుపుత్రులు నశిఞ్చిరి. ఇదిగాక ధనధాన్యములు మొదలగునవి కూడా నష్టమాయెను.

శ్లో॥ సత్యదేవేనతత్సర్వమ్ నాశితమ్మమనిశ్చితమ్।

అతస్తత్రైవగచ్ఛామి యత్రదేవస్యపూజనమ్।

మనసేతివినిశ్చిత్య యయౌగోపాలసన్నిధిమ్ ॥౬॥

తా॥ పిమ్మట ఆ రాజు సత్యదేవుని ప్రసాదమునువిడిచి వేయుట చేతనే తనయొక్క పుత్రులును, తనయొక్క ధనములును యావత్తు నశిఞ్చినవని తెలిసికొని ఆసత్యవ్రతమును చేయు స్థలమునకు వెళ్లెను.

శ్లో॥ తతోఽసౌసత్యదేవస్య పూజాఙ్గోపగణైస్సహ।

భక్తిశ్రద్ధాన్వితోభూత్వా చకారవిధినానృపః ॥౭॥

తా॥ వారిసమీపమునకు వెళ్లిన తర్వాత ఆ గోపాలకులతో గూడినవాఁడై యారాజు సత్యదేవునియొక్క వ్రతము మిక్కిలి భక్తిశ్రద్ధలతో కూడినవాఁడై కల్పోక్తవిధిగా చేసెను.

శ్లో॥ సత్యదేవప్రసాదేన ధనపుత్రాన్వితోఽభవత్।

ఇహలోకేసుఖమ్భుక్త్వా చాన్తేసత్యపురమ్యయౌ॥౮॥

తా॥ ఈ వ్రతము జేసిన తర్వాత ధన పుత్రులతో కూడా కూడినవాఁడై ఇహలోకమ్బున సకల సుఖముల ననుభవిఞ్చి అన్త కాలమన్దు వైకుణ్ఠమును బొన్దెను.

శ్లో॥ యఇదఙ్కురుతే సత్యవ్రతమ్పరమదుర్లభమ్।
శృణోతిచకథామ్పుణ్యామ్ భుక్తిముక్తిఫలప్రదామ్।
ధనధాన్యాదికన్తస్య భవేత్సత్యప్రసాదతః॥౯॥

తా॥ ఎవరు దుర్లభమయిన యీసత్యవ్రతమును చేయునో పవిత్రమయిన యీకథను వినునో వానికి సత్యదేవుని యనుగ్రహము వలన ధనధాన్య సమ్పత్తులు కలుగును.

శ్లో॥ దరిద్రోలభతేవిత్తమ్ బద్ధోముచ్యేతబన్ధనాత్।
భీతోభయాత్ప్రముచ్యేత సత్యమేప నసమ్శయః॥౧౦॥

తా॥ దరిద్రుఁడుగానున్న మనుష్యుఁడు యీవ్రతమును జేసినట్టాయెనా ధనమును బొన్దును. సఙ్కెళ్ళు వేయఁబడినవాడు చేసి నట్టాయెనా సఙ్కెళ్లనున్డి విడువబడును. భయముగలవాడు చేసినట్టాయెనా భయమునున్డి విడువఁబడును. నిజము సమ్శయము లేదు.

శ్లో॥ ఈప్సితిఞ్చఫలమ్భుక్త్వా చాన్తేసత్యపురమ్వ్రజేత్।
ఇతివఃకథితమ్విప్రా స్సత్యనా రాయణవ్రతమ్ ॥౧౧॥

తా॥ ఓ మునులారా! ఈ వ్రతము నాచరిఞ్చువారు కోరిన కోరికల ననుభవిఞ్చి అన్త్యకాలమ్బున వైకుణ్ఠము జేరుదురు. ఈ ప్రకారము మీకు సత్యవ్రతము జెప్పితిని.

శ్లో॥ యత్కృత్వాసర్వదుఃఖేభ్యో ముక్తోభవతిమానవః।
విశేషతఃకలియుగే సత్యపూజాఫలప్రదా।
కేచిత్కాలౌవదిష్యన్తి సత్యమీశన్తమేవచ।
సత్యనారాయణమ్ కేచిత్సత్య దేవన్తథాఽవరే॥౧౨॥

తా॥ సత్యవ్రతమును జేసిన మనుష్యుఁడు సర్వదుఃఖముల నున్డి విడువఁబడిన వాడగును, ఈ వ్రతము కలియుగమ్బున విశేష ఫలము నిచ్చునది. ఈ దేవుని కొన్దఱు ఈశ్వరుఁడనిన్ని, కొన్దఱు సత్యనారాయణుడనిన్ని, మఱికొన్దరు సత్యదేవుడనిన్ని పిలుతురు.

శ్లో॥ నానారూపధరోభూత్వా సర్వేషామీప్సితప్రదః।
భవిష్యతికలౌసత్య వ్రతరూపీసనాతనః॥౧౩॥

తా॥ సత్యనారాయణమూర్తి అనేక రూపములను ధరిఞ్చి, సమస్తజనులకు కోరిన కోరికల నిచ్చువాఁడై కలియుగమ్బున సత్యవ్రతరూపమును ధరిఞ్చి యున్డెను.

శ్లో॥ కథామ్వాశ్రుణుయాద్యస్తు వశ్యేద్వావ్రతముత్తమ్।
తస్యనశ్యన్తిపాపాని సత్యదేవప్రసాదతః॥౧౪॥

తా॥ ఈ కథ నెవ్వరు వినుచున్నారో, ఎవ్వరీవ్రతమును జూచుచున్నారో, వారి కన్దఱికినిగూడ సత్యదేవుని ప్రసాదము వలన సమస్తపాపములు పరిహరిమ్పబడును.

శ్లో॥ ఇత్థమాపఞ్చమాంశ్రుత్వా కామ్యాఽకామ్యఫలాన్వితామ్।
ప్రసాదమాహాత్మ్యయుతామ్ కథామ్బన్ధుజనైస్సహ।
తతోభోజయితవ్యావై బన్ధుభిస్సహబ్రాహ్మణైః।
తతశ్శృణ్వస్కథామ్ శేషామ్ రాత్రిమాప్రాతరావహేత్॥౧౫॥

తా॥ ఈ ప్రకారము పఞ్చమాధ్యాయ పర్యన్తము కామ్యము లయినటువన్టిన్ని మోక్ష ప్రదమయినటువన్టిన్ని, ఫలములతో కూడిన అనఁగా కామ్యఫల మోక్ష ఫలములను జెప్పునట్టి ప్రసాద మహాత్మ్యముతో కూడిన పై కథలను బన్ధుజనులతోగూడ గూడుకొని విని పిమ్మట బ్రాహ్మణ సమారాధనము బన్ధుసమారాధనము చేయవలయును. పిమ్మట ఆఱవ అధ్యాయము మొదలు మిగిలిన కథలను వినుచు రాత్రిని గడపవలయును.

ఇతి స్కాన్దపురాణే రేవాఖణ్డే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాయామ్ పఞ్చమోఽధ్యాయస్సమాప్తః

ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	ధూపమాఘ్రాపయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	దీపమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నీరాజనమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణస్వామినే నమః	నమస్కారా న్సమర్పయామి

(పైనుదాహరిఞ్చిన యుపహారములు ప్రతి అధ్యాయము చివర ఒక కొబ్బరికాయ కొట్టిచేయవలయును. వీలు పడని యడల అఖరి అధ్యాయము అయిన పిమ్మట ఒక్క పరి చేయవచ్చును.)

అథ పునః పూజా విధిః

ఆచమ్య । ఓమ్ కేశవాయస్వాహా । ఓమ్ నారాయణాయస్వాహా । ఓమ్
మాధవాయస్వాహా–
ఓమ్ గోవిన్దాయ నమః । ఓమ్ విష్ణవే నమః । ఓమ్ మధుసూదనాయ నమః।
ఓమ్ త్రివిక్రమాయ నమః । ఓమ్ వామనాయనమః । ఓమ్ శ్రీధరాయనమః ।
ఓమ్ హృషీకేశాయ నమః। ఓమ్ పద్మనాభాయ నమః। ఓమ్ దామోదరాయ నమః।
ఓమ్ సఙ్కర్షణాయ నమః । ఓమ్ వాసు దేవాయ నమః। ఓమ్ ప్రద్యుమ్నాయ నమః।
ఓమ్ అనిరుద్ధాయ నమః। ఓమ్ పురుషోత్తమాయ నమః । ఓమ్ అదోక్షజాయ నమః।
ఓమ్ నారసింహాయ నమః । ఓమ్ అచ్యుతాయ నమః । ఓమ్ ఉపేన్ద్రాయ నమః ।
ఓమ్ హరయే నమః । ఓమ్ శ్రీ కృష్ణాయ నమః ।- [ప్రాణానాయమ్య]

ఉత్తిష్ఠన్తు భూత పిశాచాః । యేతే భూమి భారకాః । ఏతే షామవిరోధేన బ్రహ్మకర్మ
సమారభే ॥ ఓమ్ భూః । ఓమ్ భువః । ఓమ్ సువః । ఓమ్ మహః । ఓమ్ జనః । ఓమ్
తపః । ఓమ్ సత్యమ్ ఓమ్ తత్స వితుర్వరేణ్యమ్ భర్గో దేవస్య ధీమహి
ధియోయోనః ప్రచోదయాత్ ॥

ఓమాపోజ్యోతీ రసోమృతమ్ బ్రహ్మ భూర్భువస్సువరోమ్ ॥
మమో పాత్తదురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వప్రీత్యర్థమ్ శుభే శోభన ముహూర్తే శ్రీ
మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణ ద్వితీయ పరార్థే-
శ్వేతవరాహకల్పే-వైవస్వత మన్వన్తరే కలి యుగే ప్రథమపాదే జమ్బూద్వీపే
భరతవర్షే భరతఖణ్డే మేరోర్దక్షిణ దిగ్భాగే (గఙ్గా గోదావర్యోః) కృష్ణా గోదావర్యో
మధ్యప్రదేశే- శోభనగృహే-సమస్త దేవతా బ్రాహ్మణ సన్నిధౌ అస్మిన్వర్త మాన

వ్యావహారిక చాన్ద్రమానేన.. సమ్వత్సరే అయనే...... ఋతౌ ... ... మాసే..... పక్షే..... తిథౌ ...... వాసరే॥ శుభ నక్షత్రే శుభయోగే శుభకరణ ఏవఙ్గుణ శ్రీమాన్ ..... గోత్రః నామధేయః విశేషణ విశిష్టాయామ్ శ్రీమతః.. గోత్రస్య నామధేయస్య

[వివాహితులు మాత్రము "నామధేయ" తరువాత "ధర్మపత్నీ సమేతః" అనియు "నామదేయస్య" తరువాత "ధర్మపత్నీ సమేతస్య" అనియు చెప్పుకొనవలెను.]

మమోపాత్త దురితక్షయద్వారా, మమ సకుటుమ్బస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వరాభివృద్యర్థమ్ శ్రీ లక్ష్మీ సహిత సత్యనారాయణ ప్రీత్యర్థమ్, దర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్యర్థమ్ మనోభీష్ట సకల సమ్వృత్స మృద్యర్థమ్ శ్రీ సత్యనారాయణ పునః పూజామ్ కరిష్యే। (యని నీటిని స్పృశిమ్పవలెను.)

ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	పుష్పమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	పాద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	వస్త్రమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	యజ్ఞోపవీతమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	చన్దనమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	అక్షతాన్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	ధూపమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	దీపమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	నైవేద్యమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	తామ్బూలమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	నీరాజనమ్ సమర్పయామి

ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	మన్త్రపుష్పమ్ సమర్పయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	చత్రమ్ధారయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	చామరమ్ వీచయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	నృత్యమ్ దర్శయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	గీతమ్ శ్రావయామి
ఓమ్ శ్రీ సత్యనారాయణ స్వామినే నమః	సమస్త దేవోపచార, రాజోపచార,
	భక్త్యోపచారాన్సమర్పయామి

శ్రీ సత్యనారాయణ ప్రసాదమ్ శిరసాగృహ్ణామి.(పువ్వులు తీసుకుని ధరిమ్పవలెను)

ఓమ్ యజ్ఞేన యజ్ఞమయజన్త దేవాః। తాని ధర్మాణి ప్రథమాన్యాసన్।
తేహ నాకమ్ మహిమానస్సచన్తే। యత్ర పూర్వే సాధ్యాస్సన్తి దేవాః ॥

శ్రీసత్యనారాయణస్వామిన్ యథాస్థాన ముద్వాసయామి", (కలశమును మన్డపముతో కొఞ్చెము కదిలిఞ్చవలయును)

ఆవాహనమ్ నజానామి, నజానామి విసర్జనమ్, పూజాఞ్చైవ నజానామి క్షమ్యతాఞ్చ సత్యప్రభో॥ (నమస్కరిఞ్చవలయును)

మణ్డప దానవిధిః

పునః ప్రాణానాయమ్య । ఓమ్ కేశవాయస్వాహా। ఓమ్ నారాయణాయస్వాహా।
ఓమ్ మాధవాయస్వాహా–
ఓమ్ గోవిన్దాయ నమః। ఓమ్ విష్ణవే నమః। ఓమ్ మధుసూదనాయ నమః।
ఓమ్ త్రివిక్రమాయ నమః। ఓమ్ వామనాయనమః। ఓమ్ శ్రీధరాయనమః।
ఓమ్ హృషీకేశాయ నమః। ఓమ్ పద్మనాభాయ నమః। ఓమ్ దామోదరాయ నమః।
ఓమ్ సఙ్కర్షణాయ నమః। ఓమ్ వాసు దేవాయ నమః। ఓమ్ ప్రద్యుమ్నాయ నమః।
ఓమ్ అనిరుద్ధాయ నమః। ఓమ్ పురుషోత్తమాయ నమః। ఓమ్ అదోక్షజాయ నమః।
ఓమ్ నారసింహాయ నమః। ఓమ్ అచ్యుతాయ నమః। ఓమ్ ఉపేన్ద్రాయ నమః।
ఓమ్ హరయే నమః। ఓమ్ శ్రీకృష్ణాయ నమః।- [ప్రాణానాయమ్య]

ఉత్తిష్ఠన్తు భూత పిశాచాః। యేతే భూమి భారకాః। ఏతే షామవిరోధేన బ్రహ్మకర్మ సమారభే॥ ఓమ్ భూః। ఓమ్ భువః। ఓమ్ సువః। ఓమ్ మహః। ఓమ్ జనః। ఓమ్ తపః। ఓమ్ సత్యమ్ ఓమ్ తత్స వితుర్వరేణ్యమ్ భర్గో దేవస్య ధీమహి ధియోయోనః ప్రచోదయాత్॥

ఓమాపోజ్యోతీ రసోమృతమ్ బ్రహ్మ భూర్భువస్సువరోమ్॥
మమో పాత్తదురితక్షయ ద్వారా శ్రీ పరమేశ్వప్రీత్యర్థమ్ శుభే శోభన ముహూర్తే శ్రీ మహావిష్ణోరాజ్ఞయా ప్రవర్తమానస్య అద్యబ్రహ్మణ ద్వితీయ పరార్థే-శ్వేతవరాహకల్పే-వైవస్వత మన్వన్తరే కలి యుగే ప్రథమపాదే జమ్బూద్వీపే భరతవర్షే భరతఖణ్డే మేరోర్దక్షిణ దిగ్భాగే (గఙ్గా గోదావర్యోః) కృష్ణా గోదావర్యో మధ్యప్రదేశే- శోభనగృహే-సమస్త దేవతా బ్రాహ్మణ సన్నిధౌ అస్మిన్వర్త మాన

వ్యావహారిక చాన్ద్రమానేన.. సమ్వత్సరే అయనే...... ఋతౌ ... ... మాసే.... పక్షే.....
తిథౌ ...... వాసరే॥ శుభ నక్షత్రే శుభయోగే శుభకరణ ఏవఙ్గుణ శ్రీమాన్ ..... గోత్రః
నామధేయః విశేషణ విశిష్టాయామ్ శ్రీమతః.. గోత్రస్య నామధేయస్య
[వివాహితులు మాత్రము "నామధేయ" తరువాత "ధర్మ పత్నీ సమేతః" అనియు "నామదేయస్య" తరువాత "ధర్మ పత్నీ సమేతస్య" అనియు చెప్పుకొనవలెను.]

మమోపాత్త దురితక్షయద్వారా, మమ సకుటుమ్బస్య క్షేమ స్థైర్య విజయ అభయ ఆయురారోగ్య ఐశ్వరాభివృద్యర్థమ్ శ్రీ లక్ష్మీ సహిత సత్యనారాయణ ప్రీత్యర్థమ్, దర్మార్థ కామమోక్ష చతుర్విధ ఫల పురుషార్థ సిద్యర్థమ్ మనోభీష్ట సకల సమ్వత్స మృద్యర్థమ్ శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థమ్ స్వర్ణస్వర్చిత ప్రతిమా మణ్డపదానమ్ కరిష్యే। (యని నీటిని ముట్టుకొనవలయును.)

[పూజచేయిఞ్చిన ఆచార్యునుద్దేశిఞ్చి] శ్రీ సత్యనారాయణ రూపస్య బ్రాహ్మణస్య ఉభాభ్యామ్ [దమ్పతులు చేసిన ఇద్దరును పాద్యమ్ నీరు స్పృశిఞ్చి చేయవలయును]

నమో స్త్వనన్తాయ, సహస్రమూర్తయే సహస్రపాదాక్షి శిరోరుహబాహవే, సహస్రనామ్నే పురుషాయ శాశ్వతే సహస్రకోటి యుగధారిణే నమః।

శ్రీసత్యనారాయణ రూపస్య బ్రాహ్మణస్య గన్ధ, అక్షతాన్, పుష్పాణి [ఈ మూటితో ఆచార్యుని పూజిమ్పవలయును]


వ్రతమాచరిఞ్చినవారు గోత్రనామములను చెప్పి [వివాహి తులైన] ధర్మపత్నీ సమేతోఽహమ్ మమోపాత్త దురితక్షయద్వారా శ్రీ పరమేశ్వర ప్రీత్యర్థమ్ సత్యనారాయణ స్వర్ణస్వర్చిత ప్రతిమా మణ్టపమ్ తుభ్యమహమ్

సమ్ప్రతతేర్న మమ ॥ [యథాశక్తి దక్షణను గ్రహిఞ్చి అక్షతలతోసహా ఆచార్యుని చేతియన్దు భార్య నీరు పోయగా విడిచిపెట్టవలయును]

దేవశ్శృత్వా సవితుః ప్రసవేఽశ్వినోర్బాహుభ్యామ్ పూష్ణోహసాభ్యామ్ ప్రతిగృహ్ణామి, వశ్శేయసీ ప్రతిగృహ్ణామి, ఏతద్ధాన సాద్గుణ్యార్థమ్ యథాశక్తి దక్షిణాన్తుభ్యమహమ్ సమ్ప్రతతేర్న మమ ॥

[శక్తిలేనివారు ప్రతిమ, కలశమునకు తమ శక్తి కొలది కొన్తధనము ఆచార్యుని కొసజ్జి ప్రతిమను, కలశమును గైకొన వచ్చును.]

ఓమ్ తత్సత్



మహా మన్త్రపుష్పమ్

ఓమ్॥ ధాతా పురస్తాద్యముదాజహార । శక్రః ప్రవిద్వాన్ ప్రదిశశ్చతస్రః ।
తమేవమ్ విద్వానమృత ఇహ భవతి ।
నాన్యః పన్థా అయనాయ విద్యతే॥౧॥

ఓమ్ సహస్రశీర్షమ్ దేవమ్ విశ్వాక్షమ్ విశ్వశమ్భువమ్ ।
విశ్వమ్ నారాయణమ్ దేవమక్షరమ్ పరమమ్ పదమ్॥౨॥

విశ్వతః పరమాన్నిత్యమ్ విశ్వమ్ నారాయణగ్ం హరిమ్ ।
విశ్వమేవేదమ్ పురుషస్తద్విశ్వముప జీవతి ॥౩॥

పతిమ్ విశ్వస్యాత్మేశ్వరగ్ం శాశ్వతగ్ం శివమచ్యుతమ్ ।
నారాయణమ్ మహాజ్ఞేయమ్ విశ్వాత్మానమ్ పరాయణమ్ ॥౪॥

